News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :146 | ఖమ్మం | శుక్రవారం, జూలై 11, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## బీసీసీఐ నిధుల గోల్‌మాల్

- టెండర్లు లేకుండానే పనుల అప్పగింత.. రూ.2.32 కోట్ల పక్కదారి
- మాజీ మంత్రి సంతకం ఫోర్జరీతో శ్రీచక్ర క్రికెట్ క్లబ్‌లోకి ప్రవేశం
- హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు అక్రమాలు బహిర్గతం



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ)లో అక్రమాలపై తెలంగాణ సీఐడీ దర్యాప్తు క్రమంలో పలు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన కృష్ణయాదవ్ సంతకాన్ని ఫోర్జరీ చేయడంతోపాటు బీసీసీఐ మంజూరు చేసిన రూ.2.32 కోట్ల నిధులను అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు పక్కదారి పట్టించినట్లు సీఐడీ ప్రాథమికంగా గుర్తించింది. ఈ క్రమంలో జగన్‌మోహన్‌రావుతోపాటు శ్రీచక్ర క్రికెట్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రాజేందర్‌యాదవ్, ఆయన భార్య, క్లబ్ అధ్యక్షురాలైన కవిత, హెచ్‌సీఏ కోశాధికారి సీజే శ్రీనివాసరావు, సీఈవో సునీల్ కాంటేను గురువారం అరెస్టు చేసి మల్కాజిగిరి కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం వీరికి రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ, చర్లపల్లి జైళ్లకు తరలించారు. పరారీలో ఉన్న మరో నిందితుడు దేవరాజ్ కోసం గాలిస్తున్నారు. ఎఫ్ఐఆర్, రిమాండ్ నివేదికలో పేర్కొన్న అంశాల ప్రకారం..

**హెచ్‌సీఏ అధ్యక్ష ఎన్నికల్లో గెలిచేందుకు అడ్డదారి**

హెచ్‌సీఏ అధ్యక్ష ఎన్నికల్లో గెలిచేందుకు జగన్‌మోహన్‌రావు అడ్డదారిని ఎంచుకున్నారు. తొలుత గౌలిపురా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న

వివరాలు 2లో..




# స్థానిక సంస్థల ఎన్నికల్లో.. బీసీలకు 42% రిజర్వేషన్

- ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణ
- మార్చి లోపల లక్ష ఉద్యోగాల భర్తీ
- రెండు ప్రైవేటు విద్యాసంస్థలకు యూనివర్సిటీ హోదా
- రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు


రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశం మరో శుభవార్తను ప్రకటించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. విద్య, ఉద్యోగాలతో పాటు.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీసీలకు ఈ మేరకు రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను ఈ ఏడాది మార్చిలో శాసనసభ ఆమోదించింది. ఇటీవలే పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అంశంపై హైకోర్టు కూడా నెలాఖరులోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటన్నింటిపై చర్చించిన మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 'బీసీ డెడికేటెడ్ కమిషన్'ను నియమించింది. రాష్ట్ర ప్రణాళికా విభాగం ఆధ్వర్యంలో కులగణన చేపట్టింది. అందుబాటులో ఉన్న డేటా ఆధారంగా, జనాభా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు తదుపరి చర్యలు చేపట్టాలని క్యాబినెట్ తీర్మానించింది. బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులకు మండలం, ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులకు జిల్లా, జడ్పీ ఛైర్మన్లకు రాష్ట్రం.. ఇలా యూనిట్‌గా పరిగణిస్తారు. బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుగుణంగా పంచాయతీరాజ్ చట్టం-2018లో చేయాల్సిన సవరణలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సుమారు 4 గంటల పాటు మంత్రివర్గ సమావేశం జరిగింది. పలు అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఆ వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మీడియాకు వెల్లడించారు.

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం**

"తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత.. కులగణన చేస్తామని మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ

వివరాలు 2లో..

## ఏపీ లిక్కర్ కేసులో విజయసాయిరెడ్డికి మరోసారి సిట్ నోటీసులు..



ఏపీ లిక్కర్ కేసులో దూకుడు పెంచింది సిట్. ఈ కేసులో విచారణ ముమ్మరంగా జరుపుతున్న సిట్ వైసీపీ కీలక నేతల ప్రమేయంపై ఆరా తీస్తోంది. ఈ క్రమంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి మరోసారి నోటీసులు జారీ చేశారు సిట్ అధికారులు. ఇప్పటికే ఒకసారి విజయసాయిని విచారించిన సిట్.. మరోసారి విచారణకు హాజరు కావాల్సి ఉంటుందని గతంలోనే తెలిపింది. ఈ మేరకు జులై 12న మరోసారి విచారణకు హాజరు కావాలంటూ

వివరాలు 2లో..

## ఆసుపత్రి నుంచి కేసీఆర్ డిశ్చార్జి



- సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో మరోసారి వైద్య పరీక్షలు చేయించుకున్న మాజీ సీఎం కేసీఆర్
- వారం రోజుల క్రితం రెండు రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన కేసీఆర్
- ఆసుపత్రి నుంచి డిశార్జి అయిన తర్వాత నందినగర్‌లోని తన నివాసానికి చేరుకున్న కేసీఆర్

వివరాలు 2లో..

## బెట్టింగ్ యాప్‌ల కేసులో రంగంలోకి ఈడీ

- 29 మంది సెలబ్రిటీలపై ఈసీఐఆర్.. హవాలా కోణంపై ఆరా
- నిందితుల జాబితాలో రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్ మంచు లక్ష్మి, ప్రణీత తదితరులు



బెట్టింగ్ యాప్‌ల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ తరహా యాప్‌ల కోసం ప్రమోషన్ల వ్యవహారంలో మనీ లాండరింగ్ జరిగిందనే కోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) రంగంలోకి దిగింది. 29 మంది సినీనటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్(ఈసీఐఆర్) నమోదు చేసింది. ఈ కేసులో నిందితుల జాబితాలో సినీనటులు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్, ప్రణీత సుభాశ్, అనన్య నాగళ్లతోపాటు టీవీ యాంకర్ శ్రీముఖి, శ్యామల తదితరులున్నారు. నిందితులు జంగిల్ రమ్మీ, జీత్‌విన్, లోటస్ 365.. తదితర బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదమైంది. వీరి ప్రమోషన్ల ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్‌లో డబ్బులు పెట్టి మోసపోవడంతోపాటు కొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు రూ.వేల కోట్ల డబ్బు కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. ఆయా ఘటనల నేపథ్యంలో సినీప్రముఖులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఆయా కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు ఆరంభించింది. ప్రమోషన్లు చేసినందుకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు హవాలా మార్గంలో పలువురికి డబ్బు పంపించారనే కోణంలో ఆరా తీస్తోంది. ఇప్పటికే తెలంగాణ పోలీసుల నుంచి ప్రాథమిక దర్యాప్తు వివరాలను ఈడీ సేకరించింది. త్వరలోనే నిందితులకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం కనిపిస్తోంది.

## టీవీ రామారావుపై జనసేన పార్టీ సస్పెన్షన్ వేటు!

- సొసైటీ నియామకాల్లో అన్యాయం జరిగిందంటూ టీవీ రామారావు ఆధ్వర్యంలో ఆందోళన
- అనుమతి లేకుండా ఆందోళన నిర్వహించడంపై అధిష్ఠానం సీరియస్
- కూటమి స్ఫూర్తికి విఘాతం కల్గించేలా రామారావు చర్యలు ఉన్నాయన్న పార్టీ అధిష్ఠానం
- పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి బాధ్యతల నుంచి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ

వివరాలు 2లో..



కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త టి.వి. రామారావుపై పార్టీ అధిష్ఠానం క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతల నుంచి ఆయనను తప్పించింది. ఈ మేరకు పార్టీ కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ హెడ్ వేములపాటి

## తెలంగాణ సంస్కృతి రక్షణకు కృషి



తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను రక్షించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తున్నదని కాంగ్రెస్?ఎమ్మెల్సీ విజయశాంతి తెలిపారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ఆమె కాంగ్రెస్? రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి రమేశ్?తో కలిసి మూసాపేటలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా

వివరాలు 2లో..

## చేనేత రుణమాఫీ నిధులు వెంటనే జమ చేయండి

### అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

- రుణమాఫీ కోసం రూ. 33 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- రాష్ట్ర వ్యాప్తంగా 5,691 మంది కార్మికులకు లబ్ధి
- ప్రభుత్వ వస్త్రాల ఆర్డర్లను వేగవంతం చేయాలని తుమ్మల సూచన

వివరాలు 2లో..



## పవన్ ఛాలెంజ్‌కు లోకేశ్ సై.. ఇక విద్యాశాఖ ఆధ్వర్యంలో పచ్చదనం



వివరాలు 2లో..

- పవన్ కల్యాణ్ విసిరిన సవాల్‌ను స్వీకరించిన మంత్రి నారా లోకేశ్
- విద్యాశాఖ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతామని ప్రకటన
- అమ్మ పేరుతో మొక్క నాటాలన్న ప్రధాని మోదీ పిలుపునకు స్పందన
- కొత్తచెరువులో జరిగిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో వెల్లడి
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని హామీ

# బీసీసీఐ నిధుల గోల్‌మాల్

- మొదటి పేజి తరువాయి

మాజీ మంత్రి కృష్ణయాదవ్‌తోపాటు ఇతరుల సంతకాలను ఫోర్జరీ చేశారు. కృష్ణయాదవ్‌కు తెలియకుండానే గౌలిపురా క్రికెట్ అసోసియేషన్ పేరును శ్రీచక్ర క్రికెట్ క్లబ్‌గా మార్చారు. కొత్త క్లబ్‌కు అధ్యక్షురాలిగా కవితను, ప్రధాన కార్యదర్శిగా రాజేందర్‌యాదవ్‌ను చూపారు. అనంతరం జగన్‌మోహన్‌రావు అందులో సభ్యుడిగా చేరి.. ఆ సభ్యత్వం ఆధారంగా 2023 అక్టోబరు 20న జరిగిన హెచ్‌సీఏ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలుపొందారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏదైనా క్రికెట్ సొసైటీలో ఏడాదిపాటు కొనసాగాలనే నిబంధన ఉంది. కానీ, ఎన్నికకు కేవలం నెల రోజుల ముందే జగన్‌మోహన్‌రావు శ్రీచక్ర క్రికెట్ క్లబ్ సభ్యత్వం పొందారు. మరోవైపు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(హెచ్‌ఏఐ) ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న సమయంలోనే ఆయన హెచ్‌సీఏ ఎపెక్స్ కౌన్సిల్ సభ్యుడిగా చేరడం నిబంధనలకు విరుద్ధం. ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో 2024లో జరిగిన మ్యాచ్‌లకు సంబంధించి క్యాటరింగ్ పనుల కేటాయింపులో హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ ఈ-ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని అనుసరించకుండా అధికార, నిధుల దుర్వినియోగానికి పాల్పడింది. తనకు అనుకూలమైన వారికే జగన్‌మోహన్‌రావు పనులు కేటాయించి లబ్ధి పొందారు. బీసీసీఐ మంజూరు చేసిన నిధుల వినియోగంలో జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలోని హెచ్‌సీఏ పలు అక్రమాలకు పాల్పడింది. 2023-24, 2024-25లలో 17, 18వ ఐపీఎల్ ఎడిషన్‌లకు సంబంధించి స్టేడియంలో చేపట్టిన ప్లంబింగ్ సామగ్రి పనుల్లో జగన్‌మోహన్‌రావు రూ.21,70,742 నిధుల్ని దుర్వినియోగం చేశారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ చేపట్టిన ఆ పనుల్ని హెచ్‌సీఏ ఖాతాలో చూపారు.

ఐపీఎల్ 18 సీజన్ సమయంలో టెండర్లు లేకుండానే రూ.11,85,609లతో స్టేడియంలో ఏసీలను అమర్చినట్లు లెక్క చూపారు. ఇదే సీజన్‌లో రూ.6,85,418 ఎలక్ట్రికల్ సామగ్రి కొన్నట్లు చూపారు.

ఇదే సీజన్‌లో ప్రీమియం క్యాటరింగ్ సర్వీస్ కోసం శ్రీనివాస రిసార్ట్స్ ఏజెన్సీకి రూ.31,07,700 చెల్లించారు. ఈ టెండర్లలో తక్కువ కోట్ చేసి ఎల్1గా నిలిచిన గురూస్ క్యాటరర్స్‌ను కాదని ఎల్2కు కాంట్రాక్టు అప్పగించడం గమనార్హం.

2024-25లో బీసీసీఐ డొమెస్టిక్ సీజన్‌కు సంబంధించి రూ.1,03,74,118 వెచ్చించి 1340 క్రికెట్ బంతుల్ని కొన్నట్లు చూపారు. ఇదే సీజన్‌లో క్రీడాకారుల దుస్తుల కొనుగోలు కోసం టెండర్లు లేకుండానే రూ.56,84,605 కేటాయించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో..
# బీసీలకు 42% రిజర్వేషన్

- మొదటి పేజి తరువాయి

చెప్పింది. ఇచ్చిన మాట ప్రకారం.. 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. గవర్నర్ ఆమోదంతో కేంద్ర ప్రభుత్వానికి పంపించాం. దిల్లీకి వెళ్లిన ప్రతి సందర్భంలోనూ ఈ విషయంపై అనేక పర్యాయాలు సీఎం, బీసీ శాఖ మంత్రి, ఇతర మంత్రులు.. సంబంధిత కేంద్ర మంత్రులు, కేంద్ర అధికారులతో చర్చించారు. దానిపై కేంద్రం ఎన్నో కొర్రీలు వేసి, ఆలస్యం చేస్తోంది. ఈ రిజర్వేషన్ల అమలు విషయంలో.. భవిష్యత్‌లో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు.. ఈ క్యాబినెట్‌లో అడ్వకేట్ జనరల్‌ను కూడా పిలిచి మంత్రివర్గం చర్చించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ.. స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని క్యాబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు రిజర్వేషన్లు ఇచ్చేటప్పుడు.. పంచాయతీరాజ్ చట్టం-2018ను సవరించాల్సిన అంశం కూడా క్యాబినెట్‌లో చర్చించాం. ఆర్డినెన్సు ద్వారా ఆ చట్టాన్ని సవరించే విషయాన్ని క్యాబినెట్ ఆమోదించింది.

### కొత్తగా 22 వేల ఉద్యోగాలు

ఈ ఏడాదిన్నర వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది. మరో 17,084 ఉద్యోగాల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉంది. కొత్తగా 22,033 కొలువులకు త్వరలో నోటిఫికేషన్లు ఇవ్వాలని మంత్రివర్గం చర్చించింది. మార్చి లోపల లక్ష ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ విభాగాల్లో పని చేస్తున్న ప్రతి అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల పనితీరును సమీక్షించేందుకు వీలుగా వారి ఆధార్, పూర్తి వివరాలు సేకరించాలని ఆర్థిక శాఖను మంత్రివర్గం ఆదేశించింది. ప్రభుత్వ ఉద్యోగుల హాజరు.. విధినిర్వహణలో జవాబుదారీతనం పెంచేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఉద్యోగులకు సంబంధించి నియమించిన అధికారుల కమిటీకి ఈ బాధ్యత అప్పగించాలని నిర్ణయించారు. రెండు నెలల్లో పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని మంత్రివర్గం ఆదేశించింది.

### అత్యాధునిక గోశాలల నిర్మాణం

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పశు సంవర్ధక శాఖ రూపొందించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను, కొత్తగా నిర్మించే గోశాలల డిజైన్లను మంత్రివర్గ భేటీలో ప్రదర్శించారు. రాష్ట్రంలో 306 గోశాలలున్నాయి. హైదరాబాద్‌లో ఎన్కేపల్లి, వెటర్నరీ యూనివర్సిటీ, వేములవాడ, యాదగిరిగుట్టలలో అత్యాధునికంగా గోశాలలు నిర్మించాలని నిర్ణయించారు. పశువుల నిర్వహణకు స్థలం తక్కువగా ఉండడం, వాటిల్లో పశువులు ఎక్కువగా ఉండడం వంటి వాటిపై క్యాబినెట్ చర్చించింది. రాష్ట్రంలో ఉన్న గోశాలల రిజిస్ట్రేషన్లు, వాటి నిర్వహణపై సమగ్ర విధాన పత్రం రూపొందించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో అధునాతనంగా గోశాలల ఏర్పాటు, నిర్వహణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. వచ్చే క్యాబినెట్ సమావేశంలోపు కమిటీ నివేదికను అందించాలని గడువు నిర్ణయించింది.

### 96 శాతం నిర్ణయాలు అమలు దశలో..

ఇప్పటి వరకూ 18 క్యాబినెట్ సమావేశాలు నిర్వహించాం. ఇది 19వ మంత్రివర్గ సమావేశం. గత 18 క్యాబినెట్ భేటీల్లో ప్రధానమైన 23 శాఖలపై 327 అంశాలు చర్చకు వచ్చాయి... 321 అంశాలను మంత్రివర్గం ఆమోదించింది. వీటిల్లో 96 శాతాన్ని అమలు దశకు తీసుకెళ్లాం. పేదవారి కోసం చేసిన ఈ నిర్ణయాలు వారికి చేరువయ్యాయా అనే కోణంలో ప్రతి అంశంపైనా క్యాబినెట్ క్షుణ్ణంగా చర్చించింది. ఈనెల 25న తిరిగి మంత్రివర్గం సమావేశం కానుంది. రెండు వారాలకొకసారి క్యాబినెట్ నిర్వహించాలని గతంలోనే నిర్వహించిన నేపథ్యంలో.. ప్రతి మూడు నెలలకోసారి.. ఆరు క్యాబినెట్‌లలో తీసుకున్న నిర్ణయాలపై సమీక్ష నిర్వహిస్తాం. ఈ రాష్ట్ర ప్రభుత్వం, క్యాబినెట్ దేశానికే ఆదర్శంగా ఉండాలనేది మా ఆలోచన.

రాష్ట్రంలో రెండు ప్రైవేటు విద్యాసంస్థలకు యూనివర్సిటీ హోదా ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అందులో ఒకటి అమిటీ, మరొకటి సెయింట్ మేరీ రిహాబిలిటేషన్ విద్యాసంస్థ. అమిటీ యూనివర్సిటీలో తెలంగాణ విద్యార్థులకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే నిబంధనను ప్రభుత్వం విధించింది. సెయింట్ మేరీ రిహాబిలిటేషన్ యూనివర్సిటీ ద్వారా తెలంగాణ యువతలో నైపుణ్య శిక్షణ పెంపొందించాలని సర్కార్ నిర్ణయించింది.

సంగారెడ్డి జిల్లాలో ఇటీవల కొత్తగా జిన్నారం, ఇంద్రేశం మున్సిపాలిటీలు ఏర్పడ్డాయి. వాటి పరిధిలోకి చేర్చే 18 గ్రామ పంచాయతీలను డీ లిస్టింగ్ చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేసేందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.

ఈ ఏడాది 82 కోట్ల చేప పిల్లల్ని పెంచాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇందుకోసం రూ.122 కోట్లను కేటాయించింది" అని మంత్రులు వివరించారు. ఇప్పటికే దేశంలోని అనేక రాష్ట్రాల్లో 52 శాతం రిజర్వేషన్ల పరిమితి ఎప్పుడో పోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

### 12కు చేరనున్న ప్రైవేటు వర్సిటీలు

రాష్ట్రంలో మరో రెండు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు మంత్రివర్గం ఆమోదం తెలపడంతో రాష్ట్రంలో ప్రైవేటు వర్సిటీల సంఖ్య 12కు చేరనుంది. శంషాబాద్ విమానాశ్రయ సమీపంలోని మామిడిపల్లి గ్రామం వద్ద అమిటీ విశ్వవిద్యాలయం మూడేళ్ల క్రితమే ఏర్పాటు కావాల్సి ఉండగా.. స్థల సమస్య కారణంగా జాప్యమైంది. భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం, దేశ్‌ముఖ్ గ్రామంలో ఉన్న సెయింట్ మేరీ ఇంజినీరింగ్ కళాశాల.. సెయింట్ మేరీ రీహాబిలిటేషన్ యూనివర్సిటీగా మారనుంది. ప్రస్తుతం ఈ కళాశాలలో మూడు బీటెక్ కోర్సులున్నాయి. అసెంబ్లీలో ప్రైవేట్ వర్సిటీల చట్టం-2018కి సవరణ చేసిన తర్వాత ఈ రెండూ అధికారికంగా విశ్వవిద్యాలయాలుగా మారతాయి. రాష్ట్రంలో ఇప్పటివరకు రెండు విడతలుగా 10 ప్రైవేట్ వర్సిటీలు ఏర్పాటయ్యాయి.

# టీవీ రామారావుపై జనసేన
# పార్టీ సస్పెన్షన్ వేటు!

అజయ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు.కొవ్వూరు నియోజకవర్గంలోని సహకార సొసైటీల నియామకాల్లో అన్యాయం జరిగిందని టి.వి. రామారావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నేతలు ఆందోళన చేశారు. కొవ్వూరు టోల్ గేట్ వద్ద రాస్తారోకో కూడా నిర్వహించారు.కొవ్వూరు నియోజకవర్గంలో 14 సొసైటీలు ఉన్నాయి. వీటిలో మూడు పదవులు తమకు కేటాయించాలని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి టి.వి. రామారావు డిమాండ్ చేస్తూ పార్టీ శ్రేణులతో ఆందోళన నిర్వహించారు. అయితే పార్టీ అధిష్టానాన్ని సంప్రదించకుండా టి.వి. రామారావు ఆందోళన చేయడాన్ని పార్టీ అధిష్ఠానం తీవ్రంగా పరిగణించింది. పార్టీ విధి విధానాలకు భిన్నంగా టి.వి. రామారావు వ్యాఖ్యలు చేయడం, కార్యక్రమాలను నిర్వహించడం పార్టీ దృష్టికి వచ్చిందని వేములపాటి అజయ్ కుమార్ పేర్కొన్నారు. కూటమి స్ఫూర్తికి విఘాతం కలిగేలా చర్యలు ఉన్నందున పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతల నుంచి తక్షణమే తప్పించడం జరిగిందన్నారు. తుది నిర్ణయం తీసుకునే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని రామారావుకు ఆదేశించారు.టి.వి. రామారావు 2009 ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం నుంచి తెదేపా అభ్యర్థిగా పోటీ చేసి మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఒక కేసు కారణంగా రాజకీయ ఒడిదుడుకులకు గురైన ఆయనకు పార్టీ టికెట్ లభించలేదు. అయినప్పటికీ 2014 ఎన్నికల్లో కె.ఎస్. జవహర్ గెలుపుకు మద్దతుగా ప్రచారం చేశారు.

2019లోనూ తెదేపా అధిష్ఠానం మరోసారి మొండి చేయి చూపించింది. దీంతో అదే సంవత్సరం టి.వి. రామారావు వైకాపాలో చేరారు. కొవ్వూరు నుంచి వైకాపా తరఫున పోటీ చేసిన తానేటి వనితకు మద్దతుగా నిలిచారు. 2023లో వైకాపాకు రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరారు.

# పవన్ ఛాలెంజ్‌కు లోకేశ్ సై.. ఇక విద్యాశాఖ ఆధ్వర్యంలో పచ్చదనం

రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ సంచలన ప్రకటన చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో స్ఫూర్తి పొంది, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి లోకేశ్ "మెగా పీటీఎం-2.0" (తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని మోదీ గారు పిలుపునిచ్చారు. దానిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని పవన్ కల్యాణ్ గారు సవాల్ విసిరారు. ఆ సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా. ఒక్క విద్యాశాఖ ద్వారానే ఆ కోటి మొక్కలు నాటి చూపిస్తాం" అని ప్రకటించారు.ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని లోకేశ్ తెలిపారు. విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాకుండా ఆటలు, పాటలు, యోగా వంటి వాటిలో కూడా శిక్షణ ఇస్తున్నామని వివరించారు. విద్యార్థుల ఎదుగుదలలో గురువుల పాత్ర ఎంతో కీలక మని, తల్లిదండ్రుల తర్వాత అంతటి

ఉన్నత స్థానం వారిదేనని కొనియాడారు. పాఠశాలల్లో ఎలాంటి రాజకీయాలకు తావులేదని, విద్యార్థుల భవిష్యత్తే తమకు ముఖ్యమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# చేనేత రుణమాఫీ నిధులు వెంటనే జమ చేయండి

చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నిధులను తక్షణమే వారి ఖాతాల్లో జమ చేయాలని, వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఈరోజు హైదరాబాద్‌లో చేనేత జౌళి శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖలకు అవసరమైన వస్త్రాల కోసం సెప్టెంబర్ నెలలోపే ఆర్డర్లు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే అందిన ఆర్డర్లకు సంబంధించిన వస్త్రాలను వేగంగా పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా, హైదరాబాద్‌లో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ)ని ఏడాదిలోగా యాదాద్రి జిల్లా పోచంపల్లికి శాశ్వతంగా తరలించాలని ఆదేశించారు. టెస్కో షోరూంల పనితీరును మెరుగుపరిచి, 'మహిళా శక్తి' చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలన్నారు. ఈ సమీక్షలో భాగంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, చేనేత కార్మికుల రుణమాఫీ కోసం ప్రభుత్వం రూ. 33 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5,691 మంది కార్మికులు లబ్ధి పొందనున్నారని, వెరిఫికేషన్ పూర్తి కాగానే నిధులు విడుదల చేస్తామని వివరించారు. 'నేతన్నకు చేయూత' పథకం కింద 194 మంది మృతుల కుటుంబాలకు రూ. 9.70 కోట్లు అందించినట్లు ఆమె పేర్కొన్నారు.అనంతరం, 2024 సంవత్సరానికి గాను జాతీయ చేనేత పురస్కారాలకు ఎంపికైన పుట్టపాక గ్రామానికి చెందిన గజం నర్మద, గూడ

పవన్‌లను మంత్రి తుమ్మల శాలువాతో సత్కరించారు. తెలంగాణ చేనేతకు జాతీయ స్థాయిలో గుర్తింపు తేవడం గర్వకారణమని, కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

# ఆసుపత్రి నుంచి కేసీఆర్ డిశ్చార్జి

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆయన నిన్న మరోమారు సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరారు. వైద్య పరీక్షల అనంతరం వైద్యులు డిశ్చార్జ్ చేయడంతో ఆయన హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు.అనారోగ్యంతో వారం రోజుల క్రితం ఆయన యశోద ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. రెండు రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఈ నెల 5వ తేదీన డిశ్చార్జ్ అయ్యారు. అయితే, ఆ సమయంలో వారం తర్వాత మళ్లీ ఆసుపత్రికి రావాలని వైద్యులు సూచించిన నేపథ్యంలో ఆయన నిన్న ఉదయం ఆసుపత్రికి వెళ్లి జాయిన్ అయ్యారు. ఆసుపత్రిలో అన్ని పరీక్షలు చేయించుకున్న అనంతరం కె. చంద్రశేఖర్ రావు సాయంత్రం డిశ్చార్జ్ అయ్యారు. ఆయన వెంట ఆయన సతీమణి శోభ, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ సంస్కృతి రక్షణకు కృషి

- మొదటి పేజి తరువాయి

వివిధ ఆలయాల వద్ద సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను ఆలయ కమిటీల నిర్వాహకులతో కలిసి అందజేశారు.

# ఏపీ లిక్కర్ కేసులో విజయసాయిరెడ్డికి
# మరోసారి సిట్ నోటీసులు..

- మొదటి పేజి తరువాయి

విజయసాయికి నోటీసులు జారీ చేసింది సిట్.

లిక్కర్ కేసుకు సంబంధించి ఈ నెల 12న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొంది సిట్. ఇదిలా ఉండగా.. ఈ కేసుకు సంబంధించి ఏప్రిల్ 18, 2025 తొలిసారి సిట్ విచారణకు హాజరయ్యారు విజయసాయిరెడ్డి. ఈ కేసులో కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సహా మిగతా నిందితుల వివరాలను సిట్ అధికారులకు వివరించినట్లు తెలిపారు విజయసాయిరెడ్డి. ఇప్పుడు విజయసాయి రెండోసారి విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్ గా మారింది. ఈసారి విచారణలో సిట్ అధికారులు విజయసాయిని ఏయే అంశాలపై ప్రశ్నించనున్నారు.. అందుకు విజయసాయిరెడ్డి ఏం సమాధానం ఇస్తారు అన్నది ఆసక్తిగా మారింది. మరి, కూటమి సర్కార్ భావిస్తున్నట్లుగా విజయసాయిరెడ్డి ద్వారా ఈ కేసులో జగన్ ప్రమేయంపై ఆధారాలు బయటికి వస్తాయా లేదా అన్నది వేచి చూడాలి.

# పీ 4 మార్గదర్శులతో త్వరలో సీఎం చంద్రబాబు భేటీ

## పీ4 %-% జీరో పావర్టీ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించిన సీఎం

## మార్గదర్శులను ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాలన్న సీఎం

## పేదల కోసం పెద్దలను ఆశ్రయిద్దామన్న సీఎం

పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్-పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కీలక ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో మార్గదర్శకులతో సమావేశం కానున్నారు. పీ4 %-% జీరో పావర్టీ కార్యక్రమంపై నిన్న తన క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పీ4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.ఇప్పటి వరకు ఈ కార్యక్రమంలో మార్గదర్శకులుగా ఉండేందుకు 18,332 మంది ముందుకు వచ్చారు. వీరిలో పారిశ్రామికవేత్తలు, ఎన్నారైలు, ఉన్నత వర్గాల వారు ఉన్నారు. వీరి ద్వారా 1,84,134 బంగారు కుటుంబాలకు చేయూత లభిస్తోంది. ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడంతో పాటు మార్గదర్శిగా ఉండేవారిని ప్రోత్సహించేందుకు పలు చర్యలు చేపట్టాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు.మార్గదర్శులుగా ఉండేవారిని ప్రోత్సహించడానికి స్వయంగా వారితో చంద్రబాబు సమావేశం కానున్నారు. మార్గదర్శులుగా ఉండే 200 మంది టాప్ ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు, భారీ నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఎంఎన్సీ కంపెనీల ప్రతినిధులు, సెలబ్రిటీలతో సీఎం సమావేశం కానున్నారు. ఈ నెల 18వ తేదీన అమరావతిలో వీరిని విందుకు ఆహ్వానించాలనే అంశంపై ఈ సమీక్షలో చర్చ జరిగింది.

పీ4 లక్ష్యాలను వివరించి మరింత మందిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసేలా ప్రణాళికలను సిద్ధం చేయాలని చంద్రబాబు ఆదేశించారు. సమాజంలో పేదలకు అండగా ఉండేందుకు సిద్ధంగా ఉన్న అనేక వర్గాల వారిని ఒక తాటిపైకి తెచ్చేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని సీఎం భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గురు పూర్ణిమ సందర్భంగా గురువుకు సన్మానం



సి కె న్యూస్ ప్రతినిధి పలమనేరు :గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః

తల్లి తండ్రి తర్వాత, గురువుకు మూడవ స్థానం.తల్లి తండ్రి జన్మనిస్తే, గురువు జ్ఞానాన్ని భవిష్యత్తును నిర్ణయిస్తాడు.అటువంటి గురువును సన్మానించడం ఒక ఉత్తమమైన ప్రక్రియ.

ఈరోజు, పలమనేరులోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ నందు, పలమనేరు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ నేషనల్ సెక్రెటరీ మధు మోహన్ రావు గర్ల్స్ స్కూల్ హెచ్ఎం జి సుజాత ను సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ....మధుమోహన్రావు, గురు పూర్ణిమ సందర్భంగా ఈ విధంగా సత్కరించడం చాలా సంతోషంగా ఉందని, పిల్లలందరూ బాగా చదువుకుని మంచి వృద్ధిలోకి రావాలని, గురువును గౌరవించడం, గురువు చూపించిన బాటలో నడవడం ద్వారా, భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని ,ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

మధుమోహన్రావు మాట్లాడుతూ....సామాజిక సేవ చేస్తూ....మరొకవైపు నేషనల్ హ్యూమన్ రైట్స్ సెక్రటరీగా ఉంటూ, ఈరోజు గురుపూర్ణిమ సందర్భంగా హెచ్ఎం ను సత్కరించడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, హెచ్ఎం జి సుజాత, ఉపాధ్యాయులు మరియు మధుమోహన్రావు పాల్గొన్నారు.

## భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అరుదైన శస్త్ర చికిత్స...

- నిరుపేద రాలికి భద్రాద్రి జిల్లాలో తొలిసారిగా లాప్రోస్కోపి ఆపరేషన్...
- పేద ప్రజలు, ఉన్నత అధికారుల మన్ననలు పొందుతున్న భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యులు...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 10, భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలోఎక్కడ లేని విధంగా సూపరింటెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ ఆధ్వర్యం లో, వారి పర్యవేక్షణలో డాక్టర్ వెంకట్ బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన పెరుమళ్ళ రమణ అనే మహిళకు గాలి బ్లాడర్ స్టోన్స్ ఆపరేషన్ లాప్రోస్కోపిక్ పద్ధతులు విజయవంతం గా సక్సెస్ చేశారు, ఈ ఆపరేషన్ కోసం పెరుమళ్ళ రవణ కుటుంబ సభ్యులు ఎన్నో రోజులుగా ఎంతో ఇబ్బంది పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయిస్తే సుమారుగా ఆపరేషన్ రెండు లక్షల ఖర్చు అవుతుందని చెప్పగా, వారి ఆర్థిక స్తోమత సరిపోక భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ గారిని సంప్రదించగా వెనువెంటనే స్పందించి ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఉచితంగా భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గురువారం లాప్రోస్కోపిక్ సర్జరీ చేపించారు, వాళ్ళ కుటుంబ సభ్యులు ఎంతో ఆనందంతో ప్రభుత్వ ఏరియా వైద్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు...

## వలిగొండ సింగిల్ విండో సొసైటీలో నూతన సభ్యత్వాలకు వెంటనే అవకాశం కల్పించాలి...

- సిర్పంగి స్వామి
- సిపిఎం మండల కార్యదర్శి.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జులై 10. వలిగొండ సింగిల్ విండో సొసైటీలో నూతన సభ్యులుగా చేరడానికి అర్హత ఉన్న ప్రతి రైతుకు సభ్యులుగా చేరేందుకు అవకాశం కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు

జిల్లా పరిధిలోని అనేక సింగిల్ విండో సొసైటీల్లో నూతన సభ్యుల చేర్పింపు కోసం అవకాశం కల్పిస్తున్నారని వలిగొండ సింగిల్ విండో సొసైటీలో మాత్రం నూతన సభ్యుల చేర్పింపుకు నేటికీ అవకాశం కల్పించడం లేదని కేవలం సొసైటీలో భూములను తాకట్టు పెట్టి మార్ట్ గేజ్ చేసుకున్న రైతులకు మాత్రమే సభ్యత్వం పొందే అవకాశం ప్రస్తుతం ఉండడం కాదని భూమి ఉండి సభ్యత్వం పొందేందుకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలన్నారు ఇప్పటికే అనేకమంది నూతన సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకొని ఉన్నారని పెండింగ్ లో ఉన్న వారితో పాటు నూతన సభ్యుల చేర్పింపు కోసం వెంటనే అవకాశం కల్పించేందుకు పాలకవర్గం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు

# పదివేల రూ" పెట్టి కొంటే పది రోజులు కూడా పని చేయవా..?







- భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో నాసిరకపు సైకిలను అమ్ముతున్న రమాదేవి సైకిల్ షాప్.
- ఏజెన్సీ ప్రాంతపు ప్రజలను ఎల్లవేళలా మోసం చేస్తున్నటువంటి యాజమాన్యం.
- జిల్లా క్వాలిటీ తనిఖీ అధికారులు ఉన్నారా లేరా ?
- కంప్యూటర్ బిల్లులు ఇవ్వకుండా ప్రింటింగ్ పేపర్ బిల్లుల పై వస్తువులు విక్రయిస్తున్న రమాదేవి సైకిల్ షాప్.
- జిల్లా, సేల్స్ టాక్స్ అధికారులు ఉన్నారా లేరా ?
- జి ఎస్ టి బిల్లులు ఇస్తే ప్రభుత్వానికి టాక్స్ కట్టాల్సి వస్తుందని జి ఎస్ టి బిల్లు లేకుండా వస్తువులు విక్రయిన.
- జి ఎస్ టి బిల్లు చూపెట్టకుండా ప్రింటింగ్ బిల్లులతో కోట్లల్లో ఆదాయం వెనకేసుకుంటున్న వంటి రమాదేవి సైకిల్ షాప్.
- రాష్ట్ర ప్రభుత్వానికి సేల్స్ టాక్స్ ఆదాయం కు కుచ్చుటోపి పెడుతున్నటువంటి రమాదేవి సైకిల్ షాప్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 10,భద్రాచల పట్టణంలో బస్టాండ్ కాంప్లెక్స్ లో ఎన్నో సంవత్సరాల నుంచి సైకిల్ వ్యాపారం చేస్తూ గిరిజన ప్రజలను మోసం చేస్తు గిరిజన ప్రజల రక్తాన్ని పీల్చుకుంటూ కోట్లకు పడగెత్తిన రమాదేవి సైకిల్ షాప్ యాజమాన్యం. 26 జూన్ 2025 తేదీన భద్రాచలం పట్టణాని కి చెందినటువంటి పాయం కృష్ణ కుమారి అను గిరిజన మహిళ తిని తినక తండ్రి లేని తన మనవడినీ సంతోష పరచడానికి సైకిల్ కొనడానికి డబ్బులు దాచిపెట్టుకొని, పుట్టినరోజు సందర్భంగా తన మనవడికి సైకిల్ కొనడానికి తాను తన కూతురు మనవడు వెళ్లారు. రమాదేవి సైకిల్ షాప్ నందు ఉన్నటువంటి యజమానిరాలు అభం శుభం తెలియని చిన్న పిల్లవాడికి తన దగ్గర ఉన్నటువంటి నాసిరకపు సైకిలను ఇదే కంపెనీ సైకిల్ పిల్లలంతా ఇదే సైకిల్ కొంటున్నారు నువ్వు కూడా కొనుక్కో అంటూ పిల్లగాడని మోసపూరితమైన మాటలు చెప్పి తాను తను దగ్గర ఉన్నటువంటి నాసిరకకు సైకిలను అక్షరాల 10 వేలు రూపాయలు కి సైకిల్ అమ్మడం జరిగినది. సైకిల్ కొనుక్కుని సంతోషంగా ఇంటికి తిరిగి వచ్చిన పిల్లాడి కి ఆ సంతోషం ఎన్నో గంటలు మిగల్లేదు తెచ్చిన మూడు రోజులకే సైకిలు పాడైపోవడం జరిగినది. దానిని రమాదేవి సైకిల్ షాప్ యాజమాన్యానికి ఫోన్ చేసి అడగగా ఆ సైకిల్ రిపేర్ చేసే టెక్నీషియన్ లేరు. వారం రోజుల తర్వాత తీసుకురండి చేసి పెట్టే బాధ్యత నాది అని హామీ ఇవ్వడం జరిగినది. వారం రోజుల తర్వాత తీసుకెళ్తే ఈ వస్తువు పనిచేయదు పాడైపోయింది కొత్త వస్తు వేయాలంటే 2,500 రూపాయలు అవుతది. సైకిళ్ళకి ఎటువంటి వారంటీలు ఉండవు అని డబ్బులు ఇస్తేనే సైకిల్ బాగు చేస్తానని పిల్లవాడి మామయ్యతో రమాదేవి సైకిల్ షాప్ యజమాని దురుసుగా చిరాగ్గా సమాధానం చెప్పడం జరిగింది.. తన మామయ్య సైకిల్ షాప్ యజమానిని పాడైపోయిన వస్తువు తీసేసి మామూలు సైకిల్ లాగా చేయండి అని బతిమిలాడాడు. యజమాని డబ్బులకి కక్కుర్తి పడి సరే దీనిని 500 రూపాయలు ఇవ్వు మాములు సైకిల్ లాగా చేసి ఇస్తాను అని మరలా హామీ ఇచ్చాడు. ఇచ్చి రెండు రోజుల తర్వాత ఫోన్ చేసి సైకిలు బాగు చేయడం జరిగినది వచ్చి తీసుకెళ్ళు అని పిల్లవాడి మామయ్యకి ఫోన్ చేసి రమాదేవి సైకిల్ షాప్ యజమాని తెలపడం జరిగినది. తన మామయ్య సైకిల్ షాప్ వద్దకు వెళ్లి తను ఒప్పుకున్నటువంటి 500 రూపాయలు యజమానికి ఫోన్ పే ద్వారా చెల్లించడం జరిగినది. డబ్బులు కట్టి సైకిల్ తీసుకెళ్లిన పది నిమిషాలకే మరల ఇంకొక వస్తువు పాడైపోవడం జరిగినది. వెంటనే సైకిల్ షాప్ వద్దకు సైకిల్ తీసుకొని పాడైపోయిన వస్తువుని యజమాని కి చూపెట్టగా ఈ వస్తువు పాలైపోయింది మరల 15 వందల రూపాయలు ఇవ్వు బాగు చేసి పెడతాను అని యజమాని వాళ్ళ మామయ్యతో అన్నారు. ఇదేంటి ఇప్పుడే బాగు చేసావు 500 రూపాయలు తీసుకున్నావు మళ్ళీ ఇంకొక వస్తువు పాడైపోయింది ఇట్లాంటి నాసిరక్క వస్తువులు ఎందుకు అమ్ముతున్నావు అని ప్రశ్నించగా నేను అమ్మే వస్తువుకి ఎటువంటి వారంటీలు గ్యారెంటీలు ఉండవు, నన్ను ఏ అధికారి అయినా ఏమి చేయలేడు. మాకు సంబంధించిన అధికారులకు మేము భారీగా ముడుపులు చెల్లిస్తున్నాము మీ దిక్కున చోట చెప్పుకో అంటూ పిల్లవాడిని, వాళ్ల మావయ్యకి సమాధానం చెప్పడం జరిగినది. గిరిజన ఏజెన్సీ లాంటి. ప్రాంతంలో నాసిరకపు సైకిల్ తయారీ రమాదేవి సైకిల్ షాపు పై స్టేట్ అండ్ డిస్టిక్ క్వాలిటీ చెకప్ అధికారులు. ఏజెన్సీ అధికారి అయినటువంటి ఐ టి డి ఎ, పి ఓ, జిల్లా ఎస్పీ , జిల్లా కలెక్టర్ తక్షణమే రమాదేవి సైకిల్ షాప్ ను సీజ్ చేసి యజమానిపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని భద్రాద్రి వాసులు వ్యాపోతున్నారు.

# నిర్లక్ష్య డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు.

- ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.
- పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ డే రోజున పసికందు మృతి.
- డాక్టర్ నిర్లక్ష్యం వహించారంటూ బంధువుల ఆరోపణ.
- ప్రైవేట్ హాస్పటల్ పై చూపించే శ్రద్ధ పేషంట్లపై చూపిస్తే బాగుండేది.
- నొప్పులు తట్టుకోలేక ఆపరేషన్ చేయమని ప్రాధేయపడిన పట్టించుకోని ఆసుపత్రి సిబ్బంది.
- డాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బంధువుల డిమాండ్.
- పాల్వంచ పోలీస్ స్టేషన్లో భర్త ఫిర్యాదు.. వెంటనే ఎఫ్ఐఆర్ చేసిన పోలీసులు.
- ప్రభుత్వ ఆసుపత్రి డ్యూటీలో ఉంటూనే ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు చేస్తున్న డాక్టర్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/పాల్వంచ, ప్రతినిధి, ( సాయి కౌశిక్), జూలై 10, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో జూన్ ఒకటో తారీకు పసికందు డాక్టర్ నిర్లక్ష్యానికి మృతిచెందడంతో జీర్ణించుకోలేని తల్లిదండ్రులు బంధువులు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి పసికంది మృతికి కారకురాలైన డాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐ డి ఓ సి పాల్వంచ లో సబ్ కలెక్టర్ వేణుగోపాల్ కు వినతిపత్రం అందించిన మృతి చెందిన పసికందు తండ్రి. పూర్తి వివరాల్లోకి వెళితే పాల్వంచ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ నిండు గర్భిణీ మనోవేదన పలువురిని శోక సముద్రంలో ముంచింది. లక్ష్మీదేవి పల్లి మండలం తోక భాంధల గ్రామానికి చెందిన కరుణ (23) ప్రసవం కోసం వచ్చిన గర్భిణీని పలు విధాలుగా ఇబ్బందికి గురి చేస్తూ నొప్పులు వస్తున్నాయని తట్టుకోలేక ఆపరేషన్ చేయమని రెండు చేతులు జోడించి ప్రాధేయపడిన కనికరించని డాక్టర్ ఆసుపత్రి సిబ్బంది. ఆరోగ్యంగా ఉన్న పసికందు మరికొద్ది సేపట్లో ప్రసవించవలసి ఉండగా నిర్జీవంగా ఆ బిడ్డను తల్లికి అప్పగించారు.

తల్లి బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని మానిటరింగ్ చేస్తూ నార్మల్ డెలివరీ చేయాలని చెప్పి డాక్టర్ అనూష ప్రభుత్వ ఆసుపత్రి నుండి బయటికి వెళ్లారని తరువాత నిండు గర్భిణీ అయిన కరుణాకు నొప్పులు రావడం తో భరించలేక తల్లడిల్లిన స్థితిలో హడావుడి చేసి ఆపరేషన్ థీయేటర్ కు తీసుకెళ్లి బిడ్డ చనిపోయాడు అని బంధువులకు అప్పగించి చేతులు దులుపుకున్నారు. ఆపరేషన్ కి స్ట్రక్చర్ పై తీసుకు వెళుతున్న ఆయాలు డబ్బులు డిమాండ్ చేయడం కోసమేరుపు.ఇదేమిటని బంధువులు ప్రశ్నించగా నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నించామని తప్పని పరిస్థితుల్లో ఆపరేషన్ చేశామన్నారు. కానీ పసికందు ప్రాణాలను కాపాడలేకపోయామని పలు కారణాలు చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేశారు.కరుణ బంధువులు డాక్టర్ను నిలదీయగా సాధారణంగా ఇలాంటి సంఘటనలు జరగవని ఎక్కడో ఒకటి ఇలాంటి పరిస్థితి జరుగుతుందని సినిమాలో చెప్పిన రీతిగానే నిజజీవితంలో కూడా తెలియజేసిన డాక్టర్లు అందుకు మా బాధ్యత కాదంటూ నిర్లక్ష్యపు సమాధానం చెప్పారంటూ బంధువులు ఆరోపించారు.గర్భిణీ స్త్రీ ప్రసవ నొప్పులు తట్టుకోలేక ఆపరేషన్ చేయమని ప్రాధేయపడిన డాక్టర్ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వహించారని, జాగ్రత్త వహించి ఉంటే బిడ్డ చనిపోయేవాడు కాదని, డాక్టర్ నిర్లక్ష్యంతో తల్లికి కూడా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతే ఎవరు బాధ్యత వహిస్తారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 9 నెలలు బిడ్డను మోస్తూ బిడ్డకు జన్మను ఇవ్వాలని ఎంతో ఆశతో వచ్చిన వారికి నిరాశ ఎదురయింది. నిర్జీవంగా ఉన్న శిశువును వారికి బహుమతిగా ఇచ్చారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్ ఆసుపత్రి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని బంధువులు పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇటువంటి సంఘటనలు మరల చోటు చేసుకోకుండా డబ్బు ఉన్నవారికి లేనివారికి ఒకే విధంగా వైద్యం చేయాలని, పసికందు మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. అదే రోజు జూన్ 1 రాత్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు చేసిన స్టేషన్ సిబ్బంది. బుధవారం నిర్జీవ శిశువును పోస్టుమార్టం చేసి బంధువులకు అప్పగించారు. చనిపోయిన శిశువును తీసుకొని తిరుగు ప్రయాణమైన బంధువులు. భద్రాద్రి జిల్లా అంటేనే గిరిజన జిల్లా అటువంటి జిల్లాలో గిరిజనులకు అడుగడుగున అన్యాయమే జరుగుతుంది. కలెక్టర్ భార్య ఇక్కడ డెలివరీ అయింది మనల్ని కూడా మంచిగానే చూస్తారని ఆశతో ఇక్కడికి వచ్చిన వారికి చేదు అనుభవం ఎదురయింది. ఉన్నవారికి ఒక తీరుగా లేని వారికి ఒక తీరుగా ఇక్కడ చూస్తారు అని నిరూపించిన పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది. ఏది ఏమైనాపటికి ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా డాక్టర్ పై హాస్పిటల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న బంధువులు స్నేహితులు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించే డాక్టర్లు ఆన్ డ్యూటీ లో ఉంటూనే వారి ప్రైవేట్ హాస్పటల్ కు వెళ్తున్నారని డ్యూటీలో ఉండి వారి ప్రైవేట్ ఆసుపత్రి పైనే ఎక్కువ శ్రద్ధ చూపిస్తారని. దాన్లో భాగంగానే చిన్నారి మృతి చెందిందని ఆరోపిస్తు మాకు తగిన న్యాయం చేయాలని కోరుతూ ఐ డి ఓ సి కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ ను కలిసి పూర్తిగా వివరించి వారికి వినతిపత్రం అందజేసిన కుటుంబ సభ్యులు.

# అన్నారుగూడెంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు..

**ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..**



తల్లాడ, జులై 10 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగా స్థానిక శిరిడి సాయిబాబా దేవాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా వారికి మహిళలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారి ప్రవీణ్ అభిషేకాలు, పూజలు చేశారు. మహిళలు తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలు.

- జి ప్లస్ త్రీ నిలుపుదల చేయలేని అధికారులకు అధికారాలు ఎందుకు ?
- ఆగినట్టే ఆగి ఊపందుకున్న జి ప్లస్ త్రీ నిర్మాణం.
- అధికారుల అండదండలతోటే జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలు.
- నోటీసులు అందజేస్తే నిర్మాణాలు ఆగిపోతాయా ?
- మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు అంటూ అక్రమ నిర్మాణాలు.
- జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నది అధికారులే.
- జిల్లా అధికారుల దృష్టికి వెళ్లిన ఏమిచేయలేని పరిస్థితి.







**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / లక్ష్మీదేవి పల్లి ప్రతినిధి,జూలై 10,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవి పల్లి మండలంలో నేషనల్ హైవే రోడ్డు ప్రక్కన జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాల జోరు నోటీసులు అందజేసినప్పటికీ గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అధికారుల అండదండలతో లక్ష్మీదేవి పల్లి పంచాయతీ పరిధిలో ప్రధాన రహదారి ప్రక్కన అక్రమ జి ప్లస్ త్రీ నిర్మాణాలు పూర్తి కావొస్తూ ఊపందుకున్నాయి. మే నెల పనులను నిలుపుదల చేసిన అధికారులు పనులు వేగవంతం అవుతున్న అటువైపు కన్నెత్తి చూడక పోవడంతో పనులన్నీ పూర్తి కావొస్తున్న అధికారులు స్పందించక పోవడంతో పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి .పట్టపగలే పైన కవర్లు తొలగించి నిర్మాణాలు చేస్తుంటే కంటపడకపోవడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. నోటీసులు అందజేశాం అంటూ చేతులు దులుపుకుంటున్న పంచాయతీ అధికారులు. నోటీసులు అందజేస్తే నిర్మాణాలు ఆగిపోతాయా ? అక్రమ నిర్మాణం అని తెలిసి నోటీసులు అందజేసి చేతులు దులుపుకుంటే ఎలా వాటిని ఆపే అధికారం ఎవరికి లేదా ? ఆపే అధికారం అధికారులకు లేదా అక్రమ నిర్మాణాలని ఆపాల్సిన అధికారులు వారికి అండగా నిలుస్తూ జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తయ్యే వరకు సహకరిస్తున్నారు. అనడంలో ఎటువంటి సందేహం లేదు. లక్ష్మీదేవిపల్లి అన్నపురెడ్డిపల్లి చుంచుపల్లి మండల పరిధిలో ఇంత పెద్ద అక్రమ నిర్మాణం జరుగుతున్న ఎంపీ ఓ కు కానీ పంచాయతీ కార్యదర్శి కానీ కనిపించ లేదంటారా లేదా ఇంకా ఏమైనా జరిగింటుందా అని చర్చించుకుంటున్న ప్రజలు. జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణానికి సహకరించుతున్న ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శిల పై చర్యలు తీసుకోవాలనీ కోరుతున్న ప్రజలు. అనుమాతులు లేకుండా నిర్మాణం మొదలుపెట్టిన మొదలుకొని జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తికావచ్చేవరకు అనగా కొన్ని నెలలుగా నిర్మాణం జరుగుతున్న అడ్డుకోకుండా నోటీసులు అందజేశాము అంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప పనులు ఆపలేకపోతున్నా. పంచాయతీ మండల జిల్లా అధికారులు . ప్రధాన రహదారుల ప్రక్కనే జి ప్లస్ త్రీ నిర్మాణాలు కొనసాగుతున్న అధికారుల కంటపడకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. మండల పంచాయతీ అధికారులు చేయవలసిన పనులు చేయకుండా జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ వారి నిర్మాణ పనులన్నీ పూర్తయ్యే విధంగా సహకరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహమే లేదు. దాదాపు నెల రోజులు కట్టడాలు నిలుపుదల చేసిన అధికారులు. మరి ఏమి జరిగిందో ఏమో ఇంతకుముందు నిర్మాణాలకు అడ్డుగా కవర్ కప్పి పనులు చేసిన వారు పైన కవర్లు తొలగించి పనులు చేస్తున్నారంటే ఏమిటి. ఇప్పటికైనా అధికారులు స్పందించి జి ప్లస్ త్రీ నిర్మాణాలను నిలుపుదల చేయవలసిందిగా కోరుతున్న ప్రజలు.

## హామీలు నెరవేర్చి స్థానిక ఎన్నికల్లో పోటీకి రావాలి

- ఏన్కూర్ మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులలో సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



**సి కె న్యూస్ ప్రతినిధి:**కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల, హామీలను అమలు చేసి, స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు డిమాండ్ చేశారు. ఈ రోజు ఆయన ఏన్కూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయి మళ్లీ కేసీఆర్ నాయకత్వం కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదన్నారు. ఎన్నికల సమయంలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500, రాజీవ్ యువవికాసం పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల యువతి, యువకులకు ఉపాధి కల్పనకు సబ్సిడీ రుణాలు అందిస్తామన్నారు. రాజీవ్ యువవికాసం పేరుతో దరఖాస్తులు స్వీకరించి యువతలో ఆశచూపి మధ్యలోనే నిలిపివేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమైందని, ప్రభుత్వం ఉపాధి అవకాశాలు యువతకు కల్పిస్తుంది అనుకుంటే అవి నీటి మూటలే అయ్యాయని ఆరోపించారు. రూ.2 వేల వృద్ధాప్య పెన్షన్ ను రూ.4 వేలు చేస్తామన్నారు, వికలాంగులకు రూ.6 వేలు పెన్షన్ ఇస్తామన్న హామీలు అలాగే మిగిలిపోయాయని, ప్రభుత్వం ఏర్పడి దాదాపు 19 నెలల కావొస్తున్న హామీలు హామీలుగానే ఉండిపోయాయన్నారు. రైతు బంధు రెండు పంటలకు ఎగనామం పెట్టారని, రైతు రుణమాఫీ 60శాతం రైతులకు కాలేదని, రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా రూ.10 లక్షలకు పెంచుతామని ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారం చేపట్టిందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి సొంత భూమి కలిగిన అర్హులైన లబ్దిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలని, వారికున్న స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూములను అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలన్ని అభివృద్ధి జరిగి సస్యశ్యామలంగా ఉన్నాయన్నారు. రైతులు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించారన్నారు. రాబోయే అన్ని ఎన్నికల్లో ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా కోర్టులోనే ఓటుతో బుద్ది చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని గిరిబాబు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ చాంద్ పాషా, భూక్యా ధర్మ నాయక్, షేక్ బాజీ, భూక్యా వినోద్, షేక్, నాగులమీరా, షేక్ యాకూబ్ పాషా, రచబండి వీరభద్రం షేక్ జాను, శివకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు

## బయ్యారం మండలంలో ఇందరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన గౌరవ శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య



**సి కె న్యూస్ ప్రతినిధి:** ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి గారు బయ్యారం మండలంలో కాచనపల్లి, గురుమెల్ల, గౌరారం, ఉప్పలపాడు నర్సాతండా, చొక్లతండా, బాలాజీ పేట, బాల్య తండా, చర్లపల్లి, బయ్యారం, జగ్గుతండా, సంతులాల్ బోడు తండా, గంధంపల్లి, సింగారం గ్రామ పంచాయితీలల్లో పర్యటించి నూతనంగా నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందరమ్మ ఇళ్ళు త్వరగా నిర్మించుకోవాలని, నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న తెలియజేయాలని తెలిపారు అలాగే ఇండ్ల పై విద్యుత్ తీగలు అడ్డొస్తే వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అలాగే గొల్లగూడెం గ్రామానికి చెందిన మచ్చ వెంకన్న గారు సాగు చేసుకుంటున్న ఆయిల్ ఫామ్ తోటలో మెక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఉద్యాన %ఒ% పట్టు పరిశ్రమ మరియు తెలంగాణ రాష్ట్ర నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ వారు ఎస్సీ ఎస్టీ రైతులకు 100% సబ్సిడీ, బిసి రైతులకు 90% సబ్సిడీతో ఆయిల్ ఫామ్ మొక్కలు అందిస్తున్నారని, ఆయిల్ ఫామ్ సాగు ద్వారా రైతులకు ఎన్నో రకాల లాభాలు ఉంటాయని వివరించారు. ప్రతి ఒక్క రైతు వారికున్న భూమిలో కొంత ఆయిల్ ఫామ్ సాగు చేయాలని కోరారు.

అనంతరం అదే గ్రామంలో చిట్టొజు ప్రశాంత్ భార్య చిట్టొజు షాబానా అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి పార్దివ దేహానికి నివాళ్లంర్పించి వారి కుటుంబ సభ్యులను పరమర్శించారు..

అనంతరం సింగారం గ్రామంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని నిర్మించుకోవడం ఎంతో గొప్ప విషయామని,వారు నిర్మించిన రాంజ్యాంగం ద్వారానే మనకు ఎన్నో ఫలాలు వచ్చాయని అన్నారు.

అనంతరం గంధం పెల్లి గ్రామంలో తాడిచెట్టు పై నుండి కింద పడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర దుర్గారావును పరామర్శించారు..

ఈ కార్యక్రమాలల్లో ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎఫ్ ఆర్ వో, ఇల్లందు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,జూలకంటి సీతారాం రెడ్డి,చాగర్లమూడి భాస్కర్,కిషన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందు, వజ్జ సమ్మయ్య, నూకల లక్ష్మయ్య, లింగయ్య,హరికృష్ణ రెడ్డి, ఈర్ల వీరభద్రం, రాయల ఐలయ్య, బానోత్ రాము నాయక్, బానోత్ సుధాకర్ నాయక్, బీముడు,శ్రీను, కిషన్ నాయక్,శివ సారయ్య, వీరబోయిన సంపత్, పోతుగంటి సుమన్ పగడాల శ్రీను, చేరుకుపల్లి నర్సయ్య, బరిగేల ఉపేందర్, వెంకటపతి, రమేష్, నాగరాజు, సతీష్, గణేష్ శ్రీనివాస్, లచ్చిరాం, చెరుకుపల్లి రవి, రాందాస్, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

**ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్**




**సి కె న్యూస్ ప్రతినిధి:**బిసి లకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బిసిపిఎఫ్, బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా చేస్తామని చెప్పడం బీసీ లను మోసం చేయడమే అన్నారు. గురువారం హైదరాబాద్ లో జరిగే క్యాబినేట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించాలన్నారు. అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని, 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట తప్పి.. ఎన్నికలను జీ.ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో కూడా 42శాతం బీసీలకు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీలకు అతీతంగా రాష్టంలోని బిసి సామాజిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈనెల 15 న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలతో బిసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహా ధర్నా కు బిసి ల నుండి అన్ని సంఘాలు, ప్రజలు, వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే, ఎంపీ ల వరకు రాజకయపార్టీల కతీతంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు, రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి పెద్దయెత్తున పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం హైదరాబాద్ లో ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీల మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్ గౌడ్, ప్రణీల్ చందర్, సుర్వి యాదయ్య గౌడ్, దేవి రవీందర్, సుప్ప ప్రకాష్, వల్లూరి వీరేష్, నవీన్, సాగర్, రాజేష్, మేకల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేగా కాంతారావు ని పరామర్శించిన ఎమ్మెల్సీ తాత మధు







**సి కె న్యూస్ ప్రతినిధి:**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు , తల్లి ఆనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ప్రగాడ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ కొత్తగూడెం మాజీ మంత్రివర్యులు మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర్లు వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు బీఆర్ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘవ , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గురు పూర్ణిమ సందర్భంగా గురువుకు సన్మానం



**పలమనేరు జూలై 10 సి కె న్యూస్:**గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః

తల్లి తండ్రి తర్వాత, గురువుకు మూడవ స్థానం.తల్లి తండ్రి జన్మనిస్తే, గురువు జ్ఞానాన్ని భవిష్యత్తును నిర్ణయిస్తాడు.అటువంటి గురువును సన్మానించడం ఒక ఉత్తమమైన ప్రక్రియ.

ఈరోజు, పలమనేరులోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ నందు, పలమనేరు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ నేషనల్ సెక్రెటరీ మధు మోహన్ రావు గర్ల్స్ స్కూల్ హెచ్ఎం జి సుజాత ను సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ....మధుమోహన్రావు, గురు పూర్ణిమ సందర్భంగా ఈ విధంగా సత్కరించడం చాలా సంతోషంగా ఉందని, పిల్లలందరూ బాగా చదువుకుని మంచి వృద్ధిలోకి రావాలని, గురువును గౌరవించడం, గురువు చూపించిన బాటలో నడవడం ద్వారా, భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని ,ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

మధుమోహన్రావు మాట్లాడుతూ....సామాజిక సేవ చేస్తూ....మరొకవైపు నేషనల్ హ్యూమన్ రైట్స్ సెక్రటరీగా ఉంటూ, ఈరోజు గురుపూర్ణిమ సందర్భంగా హెచ్ఎం ను సత్కరించడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, హెచ్ఎం జి సుజాత, ఉపాధ్యాయులు మరియు మధుమోహన్రావు పాల్గొన్నారు.


## కొప్పుల కమలమ్మకు నివాళులర్పించిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్:** కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ పెద్దమ్మ కొప్పుల కమలమ్మ పెద్దకర్మ ను గురువారం ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామంలో నిర్వహించగా.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై.. ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధ బాబు, మాజీ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, నాయకులు తమ్మినేని నవీన్, మద్ది వీరారెడ్డి, వీరెల్లి ప్రసాద్, కొండాపురం శ్రీను, తోట వీరభద్రం, కన్నీటి నరసింహారావు, బోడా నాయక్, పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నేకంటి నాగమ్మ కుటుంబానికి సురేష్ నాయక్ ఆత్మీయ భరోసా



**సి కె న్యూస్ ప్రతినిధి:** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురం నందు ఇటీవల మరణించిన పొన్నేకంటి.నాగమ్మ కుటుంబానికి సురేష్ నాయక్ ఆత్మీయ భరోసా ను పార్టీలకు అతీతంగా అందజేస్తుండడంతో చనిపోయిన కుటుంబానికి భరోసా గా ఉండడమే గాక అండగా ఉంటున్నాయి.పొన్నేకంటి.నాగమ్మ కుటుంబానికి ఐదు వేల రూపాయలు సహాయం అందించి, మనోధైర్యాన్ని కల్పించి ఎల్ల వేళలు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి.రవి,వెంపటి.వెంకన్న,కళ్లెం.శేష్ రెడ్డి, సురేందర్ రెడ్డి,కిరణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కొరకు ఒక్క లక్ష రూపాయలు విరాళం....



పెబ్బేరు మున్సిపాలిటీ జూలై/10( సి కే న్యూస్)పెబ్బేర్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి పెబ్బేరుకు చెందిన శ్రీ వెంకటేశ్వర బార్, రెస్టారెంట్ సభ్యులు ఆలయ కమిటీకి లక్ష రూపాయలు విరాళం అందజేయడం జరిగింది. వీరికి వారి కుటుంబానికి శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర బార్ సభ్యులు మరియు శివ భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అనుమతి లేని రోడ్ పైన పార్కింగ్ చేసిన లారీలకు ఫైన్

- ఇసుక క్వారీ యాజమాన్యం పార్కింగ్ స్థలాలలో లారీలను పార్కింగ్ చేపించాలి: ఏస్పీ శివమ్ ఉపాధ్యాయ



సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్: ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మారం గ్రామం నుండి చెరుకూరు గ్రామానికి వెళ్లడానికి సామాన్య ప్రజానీకం ప్రతిరోజు తమ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణిస్తుంది దీనికి కారణం రోడ్డుకు ఇరువైపులా ఇసుక లారీలతో రోడ్డుకి కిక్కిరిసిపోయి ఉంటుంది.

ఈ సమస్యను పోలీస్ శాఖ వారి దృష్టికి రావడంతో ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు రాంగ్ పార్కింగ్ లో ఉన్న లారీలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ వారు మీడియాకు ఈ విధంగా తెలియజేశారు.

ఈ రోజు అనగా 10-07-2025 గౌరవ ఏటూరునాగారం ఏస్పీ శివం ఉపాధ్యాయ సూచనల మేరకు ధర్మారం ఇసుక క్వారీకి లోడింగ్ కోసం వచ్చే లారీల వలన పార్కింగ్ స్థలం కానటువంటి రోడ్లపైన లారీల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు పార్కింగ్ చేయడం వలన ధర్మారం నుండి చెరుకూరు గ్రామాల మధ్యలో ట్రాఫిక్ జామ్ అయ్యి పేరూరు, అయ్యవారిపేట, ధర్మారం, చెరుకూరు గ్రామ ప్రజల యొక్క ప్రయాణం కి ఆటంకం కలుగడం వలన పేరూరు ఎస్ ఐ జి. కృష్ణ ప్రసాద్ తన సిబ్బంది తో 11నుండి 1 గంటల వరకు ట్రాఫిక్ క్లియర్ చేసి రాంగ్ పార్కింగ్ లో నిలిపినటువంటి 30లారీలకు ఫైన్ విధించడం జరిగింది

ఈ సందర్బంగా ఏటూరునాగారం ఏస్పీ మాట్లాడుతూ కచ్చితంగా ఇసుక క్వారీ నిర్వహించే ధర్మారం,టేకులగూడెం యజమానులు తప్పనిసరిగా పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకోవాలని హెచ్చరించడం జరిగింది అలాగే 163జాతీయ రహదారి పైన వాహనాలు నిలుప రాదు డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని అతి వేగం తో వాహనాలు నడుపరాదు అని సూచించడం జరిగింది.

## వ్యవసాయరంగన్ని దొరల పరం చేయద్దు,రైతు సంఘం అధ్యక్షుడు



జులై 10, (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండల కేంద్రంలో గురువారం నాడు రైతు వేదిక లో వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వం ప్రవేట్ పరం చేస్తే ఊరుకోనేది లేదని, ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకొని,ప్రైవేట్ రంగానికి కట్టబెడుతున్నదని, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం గాంధీ చౌరస్తా నుండి రైతు వేదిక వరకు ర్యాలీ నిర్వహించారు, ముందుగా వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న సవాళ్లు - పరిష్కారాలు, అనే అంశంపై సెమినార్ పై తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు కాశబోయిన భాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాలుతో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు,లాంటివి రైతులకు తక్కువ ధరకు వస్తాయని, , రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందని, తక్కువ వడ్డీకి రుణాలు లభిస్తాయని, మద్ధతు ధర లభిస్తుందని ప్రచారం చేశారు,ఇప్పుడు ప్రభుత్వం వ్యవసాయ రంగన్ని, ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకొని,ప్రైవేట్ రంగానికి ప్రోత్సహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు,

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మాధవీలత, కళ్యాణి, . తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, మండల కార్యదర్శి అయిత దివాకర్, మండల ఉపాధ్యక్షులు బిస్కి సాయి కుమార్, నగర అధ్యక్షుడు సిరిగోజి రమేష్, బిస్కి స్వామి, అంకం బాలరాజు, మొట్ట అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం



- పకడ్బందీగా సంస్థాగత నియామకాలు
- యువకులకూ ప్రాధాన్యత కల్పిస్తాం
- సిడబ్ల్యూసి ఆహ్వానితులు చల్లా వంశీ చంద్ రెడ్డి

సి కె న్యూస్ ప్రతినిధి:కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందని అందరికీ సమన్యాయమే కాంగ్రెస్ ప్రధాన సిద్ధాంతమని సిడబ్ల్యూసి శాశ్వత ఆహ్వానితులు, మాజీ ఏఐసీసీ కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు ప్రతి పోలింగ్ బూత్లో కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. పోలింగ్ స్థాయిలో పోలింగ్ బూత్ కమిటీ, గ్రామ శాఖ, మండల శాఖ,జిల్లా శాఖ అన్ని స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేసుకొని ఈ కమిటీలను బలోపేతం చేయబోతున్నామని అన్నారు. అందుకు గాను 2025 సంవత్సరాన్ని సంస్థాగత సంవత్సరంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. దానిలో భాగంగా గుజరాత్ ను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని పూర్తి చేయడం జరిగింది అని అన్నారు .ప్రతి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నియామకం కోసం స్వయంగా రాహుల్ గాంధీ గుజరాత్ వెళ్లి ప్రతి జిల్లాకు ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి స్థాయి వాళ్లను కూడా ప్రతి జిల్లాకి ఒకరని పంపించి అక్కడ ఉన్నటువంటి కార్యకర్తలతోటి నాయకులతోటి ప్రతి ఒక్కరితో మాట్లాడి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను నియమించడం జరిగింది అని అన్నారు. నాతోపాటు ఇంకా 9 మందిని ప్రతి ఒక్కరిని ఒక్కొక్క ఉమ్మడి జిల్లాకు వ్యవహారాలను చూడడానికి మండల కమిటీలు మండల అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ కమిటీలను ఆ నియామకాలని పర్యవేక్షించడానికి తనను కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాకి ఇన్చార్జిగా నన్ను పంపించడం జరిగిందని అన్నారు.

వివిధ కార్పోరేషన్లు వివిధ గవర్నమెంట్ డైరెక్టర్లు మెంబర్లకు సంబంధించినటువంటి నియామకాలు రాష్ట్ర స్థాయిలో పూర్తి చేయడానికి ఈ జిల్లా నుంచి ప్రతిపాదనలు 12వ తారీకు వరకు

పిసిసి అధ్యక్షులకు పంపించాలని తెలిపారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ముఖ్యమైన నాయకులతో చర్చించి కాంగ్రెస్ పార్టీ కోసం ఎవరైతే కష్టపడి పనిచేస్తున్నారు. మొన్న జరిగినటువంటి శాసనసభ ఎన్నికల్లో మొన్న జరిగినటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరెవరు ఎంత ప్రభావం చూపించగలిగినారు ఎవరు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ఉపయోగపడ్డారు కాంగ్రెస్ పార్టీకి ఎప్పటినుంచి సేవ చేస్తున్నారు అనేది చర్చించి ప్రతి నియోజకవర్గం నుండి రెండు పేర్లకు తగ్గకుండా ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని అన్నారు. మండల,జిల్లా స్థాయి కమిటీలకు సంబంధించి 15వ తారీకు లోపు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇవాళ అధికారంలో ఉందంటే దానికి ముఖ్య కారణం ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు,కార్యకర్త కష్టమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వల్ల కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉందనీ, మరి ముఖ్యంగా గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని గ్రామస్థాయిలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పెట్టినటువంటి కష్టాలను ఓర్చుకొని దేనికి అదరకుండా బెదరకుండా కష్టపడి గ్రామస్థాయి కార్యకర్తల వల్ల కాంగ్రెస్ పార్టీలో అధికార%శీ% లో ఉందని వారిని గౌరవించుకునే బాధ్యత ఉందని అన్నారు.

అంతేకాకుండా జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కాంగ్రెస్ కమిటీ, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏవైతే ఉన్నాయో వాటిని పూర్తిగా సమీక్షించి నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీలను ప్రతిపాదించబోతున్నామని అన్నారు. ఈ కమిటీ అధ్యక్షులకు సంబంధించి జిల్లా కమిటీ అధ్యక్షులకు కనీసం ఐదు సంవత్సరాలు పార్టీలో కష్ట పని చేసిన వారై ఉండాలని, మండల కమిటీ అధ్యక్షులకు కనీసం మూడు సంవత్సరాలు పార్టీలో విధేయతగా ఉండాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన వారినీ 50 శాతానికి తగ్గకుండా అందరికీ సమన్యాయం చేయబోతున్నామని అన్నారు. ప్రజాస్వామ్యంలో యువత ఎంతో కీలకమని ఆనాడే రాజీవ్ గాంధీ 21 ఏళ్ల ఉన్న వయోజన ఓటు హక్కును 18 సంవత్సరాలకు మార్చిన ఘనత కాంగ్రెస్కు ఉందని నేడు అదే సిద్ధాంతాన్ని ఫాలో అవుతున్నామని అన్నారు సంస్థ గత బలోపేతంలో యువతకూ తగు ప్రాధాన్యత ఇవ్వబోతున్నట్లు తెలిపారు. 12వ తారీకు వరకు జిల్లాలోనే ఉంటానని ఎవరైనా తనని కలవడానికి వీలుగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయ తలుపులు ఎప్పుడు తెరిచి ఉంటాయని తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నాయకుడు సంస్థాగత బలోపే దానికి కృషి చేయాలని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మహబూబాబాద్ ఇంచార్జి పోట్ల నాగేశ్వరరావు, ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గ ఇంచార్జి చక్కిలం రాజేశ్వరరావు, వైరా, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి దైదా రవీందర్,అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి పెసర మహిపాల్ రెడ్డి,సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీమతి మట్టా రాగమయి,ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, టి పి సి సి ప్రధాన కార్యదర్శులు కట్ల రంగారావు,మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, టి పి సి సి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్,జెర్రిపోతుల అంజనీ కుమార్,కార్పొరేటర్ మహ్మద్ రఫీదాబేగం ముస్తఫా తదితర నాయకులు పాల్గొన్నారు.


## రైతు మండల కమిటీ ఏర్పాటు చేగుంటలో



జులై 10 ( సీ కే న్యూస్) చేగుంట:చేగుంట మండల కేంద్రములో రైతు వేదికలో,రైతు సంఘం ముఖ్య సమావేశం, ఏర్పాటు వ్యవసాయ రంగంలో ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకొని ప్రైవేట్ రంగానికి కట్టబెడుతున్నదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా గాంధీ చౌరస్తా నుండి రైతు వేదిక వరకు ర్యాలీ జరిగింది. వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న సవాళ్లు - పరిష్కారాలు అనే అంశంపై సెమినార్ తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు కాశబోయిన భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ మాట్లాడారు. నూతన ఆర్థిక విధానాలుతో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల లాంటివి రైతులకు తక్కువ ధరకు వస్తాయని అప్పుడు ప్రచారం చేశారు. 1995 నుండి 2014 వరకు 3,25,000ల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మోడీ ప్రభుత్వం 2014లో ఆధికారం చేపట్టిన తర్వాత రైతుల ఆత్మహత్యలు ఆగుతాయని, రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందని, తక్కువ వడ్డీకి రుణాలు లభిస్తాయని, మద్ధతు ధర లభిస్తుందని ప్రచారం చేశారు. 2014 నుంచి 2024 వరకు 1,20,000ల మంది రైతులు, వ్యవసాయ కూలీలు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఉపాది అవకాశాలు తగ్గిపోయాయి. సంవత్సరానికి 200ల రోజుల ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించడంలేదు. 2022 వరకు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు. ఇది ఎక్కడా ఆచరణలోకి రాలేదు. కేవలం నెలకు రూ.12వేల లోపు ఆదాయం మాత్రమే లభిస్తున్నది. రైతు భరోసా లాంటి పథకాలు కౌలు రైతులకు అందడంలేదు. రైతు బీమా కూడా రావడం లేదు. వ్యవసాయానికి రుణాలు ఇచ్చే వడ్డీ వ్యాపారులు పెరిగారు. జాతీయ ఆదాయంలో ఒకశాతం దని కులు 40 శాతం వాటా పొందుతున్నారు. అలాగే 4 శాతం దనీకులు జాతీయాదాయంలో 56శాతం వాటాను కలిగిఉన్నారు. వ్యవసాయ రంగంలో ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకొని ప్రైవేట్ రంగానికి కట్టబెడుతున్నది. వ్యవసాయానికి విద్యుత్ అత్యంత ముఖ్యమైనది. దీనిని ప్రైవేటీకరిస్తున్నాయి. ఒక్కో మీటరు ఖర్చు రూ.8వేల నుండి రూ.12వేల వరకు అవుతుంది. స్వామినాథన్ కమిటీ సూచించిన ప్రకారం రైతులు పండిరచిన పంటలకు సి2 (సమగ్ర ఉత్పత్తి ఖర్చుకు) 50శాతం కలిపి మద్ధతు ధర నిర్ణయించాలి. ఇలా వరికి సి2 ఉత్పత్తి ఖర్చు క్వింటాల్కు రూ.2,840లు అవుతుంది. హెక్టారుకు 6 టన్నులు ఉత్పత్తి అవుతుంది. దీని ప్రకారం లెక్కిస్తే, రైతులకు హెక్టారుకు రూ.61,530లు నష్టం వస్తుంది. ఫలితంగా రాష్ట్ర వరి రైతులు మొత్తంమీద రూ.13,500ల కోట్లు నష్టపోతారు. రెండు సంవత్సరాల క్రితం తెలంగాణలో సి2 ప్రకారం పత్తికి రూ.11,031 మద్ధతు ధర నిర్ణయించాలి. కానీ, వ్యవసాయోత్పత్తుల ఖర్చులు, ధరల కమీషన్ (సిఎసిపి) ప్రకారం మద్ధతు ధరను క్వింటాల్కు రూ.6,264లుగా నిర్ణయించారు. అంటే, రైతుకు హెక్టారుకు రూ.30,880లు నష్టం వస్తుంది. పందొమ్మిది లక్షల హెక్టార్లకు పత్తిరైతులు మొత్తం మీద, రూ.28,000ల కోట్లను నష్టపోతున్నారు. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నం చేశారు. నిత్యావసర వస్తువుల నియంత్రణ సవరణ చట్టం, వ్యవసాయ మార్కెట్ల ప్రైవేటీకరణ, కాంట్రాక్ట్ వ్యవసాయం, 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చారు. వీటిని వ్యతిరేకిస్తూ 380 రోజులు నిరంతరం రైతులు, వారి మద్ధతుదారులు ఆందోళనలు చేశారు. 736 మంది రైతులు చనిపోయారు. ఫలితంగా, ఈ రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించాల్సి వచ్చింది. అమెరికాలతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లు చేసుకుంటున్నారు. సుంకాలు అసలు వేయకుండా (0 ట్యాక్స్) దిగుమతుల అమలుకు పూనుకుంటున్నారు. దీనివల్ల వ్యవసాయం, హార్టికల్చర్ ఉత్పత్తి రైతులు దెబ్బతింటారు. 2016లో ఒకొక్క రైతుకు 61,286 డాలర్లను అమెరికా ప్రభుత్వం రాయితీగా ఇచ్చింది. 2018- 19లో భారత రైతులకు 282 డాలర్లను మాత్రమే రాయితీగా భారత ప్రభతం ఇచ్చింది. అందుకనే, అసమాన పోటీని భారత రైతులు ఎదుర్కొంటున్నారు. డ్రాఫ్ట్ నేషనల్ అగ్రికల్చర్ ఫాలసీని అమలు చేయమని రాష్ట్రాలను కేంద్రం వత్తిడి చేస్తున్నది. కేరళ, పంజాబ్, తమిళ్నాడు రాష్ట్రాలు అమలు చేయం అని చెప్పాయి. కేరళలో సహకార సంఘాలు బలంగా ఉన్నాయి. ఆకలి, ఆహార భద్రతా సమస్య అక్కడ లేవు. దేశ వ్యాప్తంగా ఆహార భద్రతా, వ్యవసాయోత్పత్తిని కార్పొరేట్లకు అప్పజెప్పే ప్రయత్నం కేంద్రం చేస్తున్నది. కర్నాటకలో కార్పొరేట్లకు 20వేల ఎకరాలను “అగ్రీ ట్యూరిజం పేరుతో అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారు.

ఈ సెమినార్ లో వ్యవసాయ విస్తరణ అధికారి మాధవీలత, కళ్యాణి మాట్లాడారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, మండల అధ్యక్షులు కే భాస్కర్, కార్యదర్శి అయిత దివాకర్, మండల ఉపాధ్యక్షులు బిస్కి సాయి కుమార్, నగర అధ్యక్షుడు సిరిగోజి రమేష్, బిస్కి స్వామి, అంకం బాలరాజు, మొట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాకీ టాకీలతో పట్టణ పర్యవేక్షణ మరింత మెరుగ్గా - ఖమ్మం నగరపాలక సంస్థ




సి కె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న జవాన్లకు డ్యూటీ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడానికి వాకీ టాకీలు అందజేయడం జరిగింది. ఈ వాకీ టాకీల వాడకంతో జవాన్ల కదలికలపై సమగ్ర పర్యవేక్షణ సాధ్యమవుతోంది.

ప్రతి జవాన్ వాకీ టాకీ ద్వారా కనెక్ట్ అయ్యి, తాను పనిచేస్తున్న ప్రదేశాన్ని నగరపాలక సంస్థకు తెలియజేస్తున్నారు. దీని ఆధారంగా ఖమ్మం నగరపాలక సంస్థలోని నియంత్రణ గదిలో ఉన్న అధికారులు - జవాన్ ఎక్కడ పని చేస్తున్నాడు, ఏ టైం కి డ్యూటీకి వచ్చారు, ఎప్పుడు వెళ్లారు, ఎలాంటి పనులు చేపట్టారు - అన్నీ వాకీ టాకీ ద్వారా లైవ్ లొకేషన్ ఆధారంగా తెలుసుకోవచ్చు.

ఈ చర్య ద్వారా పనిచేసే సిబ్బంది సమర్థత పెరగడమే కాకుండా, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి సహకరించనుంది. జవాన్ల సమర్థవంతమైన సమన్వయం, హాజరు మరియు కర్తవ్య నిబద్ధతను పర్యవేక్షించేందుకు ఇది ఒక ప్రయోగాత్మక మరియు ప్రగతిశీల చర్యగా నిలుస్తోంది.

“వాకీ టాకీలు అందుబాటులో ఉండడం వల్ల ప్రతి జవాన్పై నిఘా ఉంచడం సులభతరమవుతుంది. వారి పనితీరు మరియు సమయపాలనపై పూర్తి సమాచారం ఉన్నందువల్ల, అవసరమైన మార్పులు, అభివృద్ధులు వేగంగా చేపట్టవచ్చు,” .

ఖమ్మం నగరపాలక సంస్థ పట్టణ పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ మరియు ఇతర మౌలిక సేవల నిర్వహణలో పారదర్శకతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నది.

## రెండవ రోజు మెగా ఆధార్ క్యాంపును అధిక సంఖ్యలో సద్వినియోగ పరచుకున్న ప్రజలు..

- అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 10, కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మెగా ఆధార్ క్యాంపును రెండవ రోజు కొత్తగూడెం, పాల్వంచ, లక్ష్మీదేవి పల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు మరియు చండ్రుగొండ మండలాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున క్యాంపు ను సందర్శించి ఆధార్ వివరాల నవీకరణ, చిన్నపిల్లల బయోమెట్రిక్ నమోదు, చిరునామా మార్పులు, మొబైల్ నెంబర్ అనుసంధానం తదితర సేవలను వినియోగించు కున్నారని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా ఆధార్ క్యాంపుకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, ఆధార్ సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ప్రజలు క్యాంపును సందర్శిస్తున్నారని తెలిపారు. కలెక్టర్ కార్యాలయం లో రేపు మధ్యాహ్నం ఒంటిగంట వరకు మెగా ఆధార్ క్యాంప్ ను నిర్వహించడం జరుగుతుందని, కావున ప్రజలు సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు.

## సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జాప్యం చేస్తే కాంట్రాక్ట్ రద్దు చేస్తాం.

- సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ హెచ్చరిక
- మొదటి, రెండవ దశ లో చేపట్టిన ప్లాంట్ల నిర్మాణాలను అక్టోబర్ లోపు పూర్తి చేయాలి.
- బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ పనులను ఆగస్టు లోపు పూర్తి చేయాలని ఆదేశం.
- సోలార్ ప్లాంట్ల నిర్మాణాలపై జరిపిన సమీక్షలో సింగరేణి చైర్మన్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జులై 10, రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ చేపట్టిన సోలార్ ప్లాంట్ల నిర్మాణాలను ఒప్పందంలో పేర్కొన్న కాల పరిమితికి లోబడి పూర్తి చేయాలని, నిర్మాణ పనుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ఏజెన్సీల కాంట్రాక్టులు రద్దు చేస్తామని, బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ హెచ్చరించారు .

హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై అధికారులు మరియు సంబధిత కాంట్రాక్టర్లతో ప్రత్యేకించి సమీక్షించారు. మొదటి దశలో ఇంకా పూర్తి చేయాల్సి ఉన్న 54.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం, రెండవ దశలో పూర్తి చేయాల్సి ఉన్న 67.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ల నిర్మాణ ప్రక్రియ పై ఆయన నిశితంగా సమీక్షించారు. ఈ నిర్మాణాలను నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయకుండా, తీవ్ర జాప్యం చేస్తున్న నిర్మాణ ఏజెన్సీల పై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిల్లుల చెల్లింపుల విషయంలో సింగరేణి సంస్థ నుంచి ఎటువంటి జాప్యం లేనప్పటికీ నిర్మాణ సంస్థలు తమ పనులను సకాలంలో పూర్తి చేయకపోవడం శోచనీయమన్నారు. ఇకనైనా సరే ఇచ్చిన పనులను అక్టోబర్ నెల నాటికి వేగంగా పూర్తి చేయాలని కోరారు. ఇకపై ఎటువంటి పొడిగింపులు ఉండవని స్పష్టం చేశారు.

నిర్మాణ ఏజెన్సీలకు ఇదే చివరి అవకాశంగా భావించాలని,నిర్మాణాలను అక్టోబర్ కల్లా పూర్తి చేయనట్లయితే సదరు ఏజెన్సీకి ఇచ్చిన కాంట్రాక్టును రద్దు చేయడం జరుగుతుందని, పనుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహించిన వారిని కంపెనీలో బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని కూడా ఆయన హెచ్చరించారు. నిర్మాణ పనులను అక్టోబర్ నెల కల్లా పూర్తి చేయడానికి సింగరేణి సోలార్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్లాంట్ల పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయించకపోతే సంబంధిత అధికారుల పనితీరును వారి సర్వీస్ రికార్డులతో నమోదు చేస్తామని హెచ్చరించారు.

మందమర్రి లో 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కు అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం (బి.ఇ.ఎస్.ఎస్) వ్యవస్థ పనులను కూడా ఆగస్టు లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు కాగా కేంద్ర ప్రభుత్వ సూర్య ఘర్ యోజన పథకం కింద సింగరేణిలో వివిధ భవనాలపై చేపట్టిన 32.75 మెగావాట్ల రూఫ్ టాప్ ప్లాంట్ల నిర్మాణపు పనులన్నీ డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి. సత్య నారాయణ రావు, ఈడీ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, జనరల్ మేనేజర్ (సోలార్) బి.సీతారామం, జనరల్ మేనేజర్ (వర్క్ షాప్) ఫ్రిజరాల్డ్, పీపీడీ(హెచ్‌వోడీ) విశ్వనాథరాజు, సంబంధిత ఏరియా ఇంజినీర్లు, సోలార్ ప్లాంట్ల ఇంజినీర్లు, వర్క్ షాప్ ఇంజినీర్లు మరియు వివిధ కాంట్రాక్టు ఏజెన్సీల ప్రతినిధులు సమీక్షలో పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్ ప్రారంభోత్సవ సభ



సి కె న్యూస్ ప్రతినిధి:బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పేరుతో ఒక వర్గానికి చెందిన ఓట్లను తొలగించేందుకు ఎన్నికల కమిషన్ ప్రయత్నం చేస్తున్నదని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. బిహార్ మాదిరిగానే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, కేరళ తదితర ఏ రాష్ట్రంలోనైనా ఓటర్లను తొలగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో ప్రజలు, ప్రజాస్వామ్య పార్టీలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. హైదరాబాద్ హిమాయత్ పునర్ నిర్మితమైన సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్ ప్రారంభోత్సవం గురువారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో రాజా ప్రసంగిస్తూ దేశంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించి నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించాల్సిన రాజ్యాంగ బద్ధమైన ఎన్నికల కమిషన్ చర్యలు ఓటర్లకు ప్రమాదకరంగా మారాయన్నారు. అందుకే బిహార్ ప్రత్యేక సవరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడి ముందుకు తీసుకు వెళ్లడానికి లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలు, శక్తులను బలోపేతం చేయవలసిన అవసరం ఉందని డి.రాజా అన్నారు. 'భారతదేశం ప్రస్తుతం సంక్షోభంలో ఉంది. అనేక క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటుంది. కేంద్రంలో మతతత్వ శక్తులు అధికారాన్ని హస్తగతం చేసుకున్నాయి. ఆ శక్తులు తమ చేతుల్లో ఉన్న రాజకీయ శక్తిని, ప్రభుత్వ అధికారాన్ని ఉపయోగించి అంబేద్కర్ సహా మహనీయులు అందించిన రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తున్నాయి. రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు, రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన లౌకిక, ప్రజాస్వామ్య, సంక్షేమ దేశాన్ని మతతత్వ, ఫాసిస్టు శక్తులు దేశాన్ని మతరాజ్యంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. అందులో భాగంగానే దేశాన్ని, దేశ చరిత్రను మార్చేందుకు రాజ్యాంగం నుంచి సెక్యులరిజం పదాన్ని తొలగించడమే లక్షంగా పెట్టుకున్నాయి" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన లౌకిక, ప్రజాస్వామ్య, ఫెడరల్ వ్యవస్థలు మతతత్వ ఫ్యాసిస్టుల శక్తుల దాడికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడి ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9వ తేదీన కార్మిక, ఉద్యోగ దేశవ్యాప్త సమ్మె విజయవంతమైందని, ఇలాంటి ఉధృతమైన పోరాటాలను దేశ ,కార్మికవర్గ, పేదల ప్రయోజనాల కోసం భవిష్యత్తులో కొనసాగించాల్సిన అవసరముందన్నారు. కుల, మత రహిత సోషలిస్టు సమాజ నిర్మాణం కమ్యూనిస్టుల లక్ష్యమని, ఆ లక్ష్యం కోసం, మెరుగైన భారతదేశం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాడుతామని ఉద్ఘాటించారు.

**విప్లవానికి నిలయం మఖ్దూంభవన్**

పునర్ సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూభవన్ కేవలం పార్టీ కార్యాలయం కాదని, ఇది తెలంగాణ రాష్ట్రంలో విప్లవానికి నిలయమని, విప్లవ పోరాట కార్యక్రమాలకు, విప్లవోద్యమ సాహిత్యానికి నిలయమని, ఇక్కడికి వచ్చిన కమ్యూనిస్టు శ్రేణులు పోరాట స్ఫూర్తితో ముందుకు వెళతారని రాజా అన్నారు. కమ్యూనిస్టులు అంటే ఒక జీవన విధానం అని, మానవతావాదులని, ఒక సిద్ధాంతం, ఒక సంస్కృతి అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు లౌకిక, ప్రజాస్వామ్య శక్తులలో సిపిఐకి మంచి గుర్తింపు ఉండడం అభినందనీయమని ఆయన అన్నారు.

**వర్గ దోపిడీ కొనసాగినంత కాలం కమ్యూనిస్టులు ఉంటారు : సురవరం సుధాకర్ రెడ్డి**

ప్రపంచంలో వర్గ దోపిడీ కొనసాగినంత కాలం కమ్యూనిస్టులు ఉంటారని సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సువరం సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాపంగా నేడు తీవ్ర సంక్షోభంతో పాటు యుద్ధ వాతావరణం నెలకొందన్నారు. అమెరికా అధ్యక్షులుగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత యుద్ధ ప్రమాదాలు మరింత తీవ్రతరమయ్యాయని తెలిపారు. ఫలితంగా నిరుద్యోగం పెరిగి ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతుండగా, మరోవైపు కార్మికులు, యువత తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడీ కొనసాగుతోందన్నారు. ఆ క్రమంలో ప్రపంచంలో పలు దేశాల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తుండగా, భారతదేశానికి ఉత్తరాన ఉన్న నేపాల్, దక్షిణాన ఉన్న శ్రీలంకలో కమ్యూనిస్టులు అధికారం చేపట్టడం హర్షనీయమన్నారు. దేశంలోప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఫాసిస్టు పాలన కొనసాగుతుందని, ఇది పూర్తి ఫాసిజమా, పాక్షిక ఫాసిజమా అని చర్చ జరుగుతోందని, అయితే ఈ ప్రభుత్వం మాత్రం ఫాసిజం వైపు వెళు తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ బుధవారం జరిగిన సార్వత్రిక సమ్మెలో 25 కోట్ల మంది పాల్గొని నిరసన వ్యక్తం చేశారని, శ్రామిక వర్గానికి తన విప్లవ జేజేలు అని అన్నారు. ప్రజా సమస్యలపై వర్గ పోరాటం చేసి ఎంతో మంది అమరులయ్యారని, ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న విజయాలను నిలబెట్టేందుకు పోరాటాలను మరింత ముందుకు తీసుకువెళ్ళాలన్నారు. తాము విద్యార్థి నాయకులు ఉన్న సమయంలో నిర్మించిన మగ్ధూంభవన్ 50 ఏళ్ల తర్వాత పునర్ నిర్మితం చేసిన భవనాన్ని తాను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

లౌకిక, ప్రజాస్వామిక భారతదేశాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు కలిసి ముందుకు సాగాలని టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

కమ్యూనిస్టు, కాంగ్రెస్ అనుబంధం విడదీయరానిదని, ఇది ఇలాగే కొనసాగిస్తూ ముందుకు సాగాలని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని కోరారు. హైదరాబాద్ హిమాయత్ పునర్ నిర్మితమైన సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్ ప్రారంభోత్సవ సభ గురువారం జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో మహేష్ సందేశమిస్తూ కాంగ్రెస్ పాటు కమ్యూనిస్టులు కూడా బలపడాలని కోరుకునే వ్యక్తిని తాను అన్నారు. కమ్యూనిస్టు భావజాలానికి మరణం లేదని, సిద్ధాంతాలకు కొదవలేదని, నాయకత్వం వస్తూనే ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల్లో కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కలయికను ప్రజలు కూడా విశ్వసించారని చెప్పారు. 1976లో జరిగిన మగ్ధూంభవన్ ప్రారంభోత్సవ సమయంలో నాడు కాంగ్రెస్ మంత్రులు పాల్గొన్నారని, ప్రస్తుతం పునర్ నిర్మిత మగ్ధూం భవన్ ప్రారంభోత్సవంలో తాను పాల్గొన్నానని మహేష్ కుమార్ గుర్తు చేసుకున్నారు. మఖ్దూం మొహియుద్దీన్ తన జీవితాంతం ప్రజల కోసమే పనిచేశారని కొనియాడారు. ప్రజా భవనాలు, కమ్యూనిస్టు ఆస్తులు ప్రజలకు ఉపయోగపడేవన్నారు.

**లౌకికవాదమంటే అర్బన్ నక్సలైట్ ముద్ర వేస్తున్నారు**

దేశం బలపడి, మరింత ముందుకు సాగాలంటే లౌకికవాద శక్తులు బలపడాలని మహేష్ అన్నారు. దేశాన్ని పాలిస్తున్న ఫాసిస్టు ప్రభుత్వం లౌకికవాదం అంటే అర్బన్ నక్సలైట్లుగా, ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడితే దేశ ద్రోహులుగా ముద్ర వేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మావోయిస్టులు లొంగిపోయేందుకు సిద్దంగా ఉన్నప్పటికీ ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాల్పులు జరుపుతోందని విమర్శించారు. దీనికి సంబంధించిన చర్చలలో తాను పాల్గొంటే, తనను కూడా అర్బన్ నక్సలైట్ చిత్రీకరిస్తున్నారన్నారు. అడవులో ఉన్న విలువైన ఖనిజ సంపదను ప్రైవేటు వ్యక్తుల చేతిలో పెట్టేందుకు నరమేధానికి పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. తాను కూడా హిందూవునేనని, కానీ హిందూవు కార్డును ఉపయోగించుకోబోనని, కానీ కొందరు మేధావులు కూడా హిందూవు కార్డులను వాడుకోవడం దురదృష్టకరమన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినప్పటికీ కష్టనష్టాలను అధిగమిస్తూ తాము ముందుకు సాగుతున్నామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ ముందుకు వెళు న్నామని, మరింత చేయాల్సి ఉందని, ఇందుకు కమ్యూనిస్టుల సహకారం కావాలని కోరారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు కాంగ్రెస్, సిఎం రేవంత్ సహకరిస్తారన్నారు. డి.రాజా, సురవరం సుధాకర్ రెడ్డి జీవితాలు తమకు స్ఫూర్తి దాయకమని, వారు తమ జీవితం మొత్తం ప్రజలకు త్యాగం చేశారని మహేష్ కొనియాడారు. కేరళ రాష్ట్రంలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్ వేర్వేరుగా ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ, జాతీయ, లౌకికవాదం, ప్రజాస్వామ్యవాదం విషయంలో జాతీయ స్థాయిలో అందరూ కలిసి ముందుకు సాగుతామని అన్నారు. బిజెపి ప్రభుత్వం తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు రాజ్యాంగబద్ధ సంస్థలను ఒక్కొక్కటిగా నిర్వీర్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశాన్ని న్యాయవ్యవస్థను కాపాడాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

**ప్రభుత్వ వ్యతిరేక నిరసనలకు వేదికగా 'మఖ్దూంభవన్'**

సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో ధర్నాలు నిషేధించారని, ఇందిరాపార్క్ ధర్నాచౌక్ ఎత్తివేసి, అనేక నిర్భాంధాలు విధిస్తే, అన్ని రాజకీయ పార్టీలకు 'మఖ్దూంభవన్' నిరసనలకు వేదికగా మారిందని గుర్తు చేశారు. లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్షవాదులు ఒక వేదిక మీదకు వచ్చారన్నారు. మావోయిస్టులు కాల్పులను విరమించిన తర్వాత కూడా 'ఆపరేషన్ కాగర్'లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా యుద్ధం ప్రకటించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం ఏకపక్ష యుద్ధం ప్రకటించడాన్ని నారాయణ ఖండించారు. మనుషులను,నక్సలైట్లను కేంద్ర ప్రభుత్వం చంపవచ్చని, కానీ నక్సలిజాన్ని మాత్రం చంపలేరని స్పష్టం చేశారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టులతో ప్రభుత్వం శాంతిపూర్వక చర్చలు నిర్వహిస్తే, దేశానికి ఒక మంచి సందేశాన్ని పంపించినట్టుగా ఉంటుందని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ సూచించారు. ఏమాత్రం అవకాశం ఉన్న ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపడం లేదని మండిపడ్డారు. ఎర్రజెండాలన్నీ ఒక్కటైతే కమ్యూనిస్టులకు ఎదురే ఉండబోదని చెప్పారు. వందేళ్లు అయినా కమ్యూనిస్టు పార్టీ మరింత పెరగడమే తప్ప తగ్గిందిలేదని కమ్యూనిస్టు నాయకులు నాలుగవ తరం కూడా వచ్చిందన్నారు. 'మగ్ధూంభవన్' అనేది ఒక వారసత్వం లాంటిదని, కమ్యూనిస్టులకు ఇదే తాజ్ చార్మినార్ అన్నారు. పెద్దలు నిర్మించిన భవనంలో పురావాస్తు లాంటి జ్ఞాపకాలు ఉండాలనే ఉద్దేశంతోనే ఈ భవనాన్ని పునర్ నిర్మితం చేశామని కూనంనేని వివరించారు. మగ్దూంభవన్ పునర్ నిర్మితం పూర్తికావడంతో కమ్యూనిస్టు నాయకులు రాజ్ బహదూర్ గౌర్ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఇందుకు సహాయ సహకారాలు అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ కలిసి కోరినట్లు తెలిపారు. అదేవిధంగా ఇందకు సహకరించాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరోసారి విజ్ఞప్తి చేస్తున్నమన్నారు.

**సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి మాట్లాడుతూ**

పేద, ధనిక, కుల,మత,స్త్రీ,పురుష అసమానతలు లేని, సమాజ నిర్మాణానికి , సోషలిస్టు బావాలను ముందుకు తీసుకెళ్లే విషయంలో దోపిడీ వర్గాలకు కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు బావాలు కలిగిన వారే ప్రత్యామ్నాయం అవుతారని తెలిపారు. ఆ దిశగా ప్రత్యామ్నాయ ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. మతోన్మాద, హిందూత్వ ఏజెండా పేరుతో కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బిజెపి దోపిడీ వ్యవస్థకు,బావజలానికి వ్యతిరేకంగా లౌకిక శక్తులను కలుపుకుని పోరాటం చేయాలని సూచించారు. బిజెపిని గద్దె దించేందుకు అందరూ కలిసి ముందుకు సాగాలన్నారు. సిపిఐ-(న్యూడెమోక్రసి ) రాష్ట్ర నాయకులు వెంకట్రామయ్య మాట్లాడుతూ హిందూత్వం, మతం పేరుతో ఫాసిస్టు ప్రమాదాన్ని తక్కువ అంచనా వేయవద్దని, అది అందరినీ మింగేస్తుందన్నారు. వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ రెండు కలిసి విద్యుత్ ఉద్యమం చేసి, చరిత్ర సృష్టించామని గుర్తు చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఇప్పటికీ దండకారుణ్యంలో చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్ వ్యతిరేంగా జాతీయ స్థాయిలో ఒక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి.రాజా చొరవ తీసుకోవాలని కోరారు. తద్వారా పార్లమెంట్ సమావేశంలో ప్రతిపక్ష ఎంపిలు ఆపరేషన్ కగార్ అంశాన్ని లేవనెత్తాలని విజ్ఞప్తి చేశారు.సిపిఐ -మాస్ రాష్ట్ర నాయకుడు అన్వేష్ మాట్లాడుతూ కమ్యూనిస్టు వాసనే ఉండకూడదనే పరిస్థితుల్లో మగ్ధుంభవన్ సౌకర్యవంతంగా తీర్చిదిద్దడాన్ని అభినంధించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముస్లిం, క్రైస్తవులు ఆ తర్వాత కమ్యూనిస్టులే లక్షం చేసుకున్న నేపథ్యంలో ఒక విప్లవ కేంద్రంగా మగ్ధుం భవన్ పునః నిర్మాణం ఎంతో దోహదపడుతుందని చెప్పారు. కేంద్రంలోని ఫాసిస్టు ప్రభుత్వాన్ని తిప్పికొట్టేందుకు లౌకిక, ప్రజాస్వామ్య శక్తులలో ఐక్యతవచ్చేందుకు అందరూ ప్రయత్నించాలన్నారు.ఆర్ఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు జానకి రాములు మాట్లాడుతూ వామపక్ష ఉద్యమానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమ కేంద్రంగా మగ్ధుం భవన్ అనేక సేవలను అందిస్తుందన్నారు. చైతన్యవంతమైన ఉత్సాహాన్ని తీసుకొచ్చేందుకు మగ్ధుం భవన్ పునః నిర్మాణం ఎంతో దోహదపడుతుందన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలు జరభద్రం.

- "ములుగు జిల్లాలో వరదల పట్ల పోలీస్ శాఖ ముందస్తు సూచనలు."
- "భారీ మోతాదులో దిగువకు వరద నీరు విడుదల."
- "మత్స్యకారులకు హెచ్చరిక.!"
- " ప్రభుత్వ అధికారులకు మండల ప్రజలు సహకరించాలని వెంకటాపురం సబ్ ఇన్స్పెక్టర్ కోరారు.."

"వెంకటాపురం మండలం సి కె న్యూస్ ప్రతినిధి ముల్తాని."

ఇటీవల మూడు రాష్ట్రాలలో కురుస్తున్నటువంటి భారీ వర్షాల కారణంగా, ప్రాంతీయ ప్రమాదాలని దృష్టిలో పెట్టుకుని దిగువ ప్రాంతానికి భారీ మోతాదులో వరద నీటిని విడుదల చేసేందుకు అధికారులు నిర్ణయించుకున్నందున.. తెలంగాణ రాష్ట్రంలోని దిగువ ప్రాంత ప్రజలంతా కూడా అప్రమత్తంగా ఉండాలి అని ములుగు జిల్లా పోలీస్ శాఖ ముందస్తు చర్యల్లో భాగంగా, గోదారి లంక ప్రాంతాలలో పశువులను మేపేందుకు ఎవరు కూడా సాహసం చేయొద్దని.. మరియు ఎగువ ప్రాంతం నుంచి విడుదల అవుతున్నటువంటి వరద నీరు ఉగ్రరూపం దాల్చడంతో మత్స్యకారులు అంతా కూడా అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆదేశాలు జారీ చేశాయి.. గిరిజన ప్రభావిత ప్రాంతాలలో జాతీయ రహదారులపై వాగులు,వంకలు, గోదావరి కమ్ముకి పొంగి అవకాశాలు ఉన్నందున. ప్రయాణికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు, పెరుగుతున్న గోదావరి ప్రవాహం పట్ల లోతట్టు ప్రాంత ప్రజలంతా కూడా, రైతులతో సహా అప్రమత్తంగా ఉండాలి అని వెంకటాపురం సబ్ ఇన్స్పెక్టర్ మీడియా సమావేశంలో తెలియజేశారు...





# సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి.....

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ప్రతి రోజు 40 ఏసికే సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యంగా పని చేయాలి
- సీఎంఆర్ రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో సమీక్షించిన అదనపు కలెక్టర్




**సి కె న్యూస్ ప్రతినిది:**
సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ రైస్ మిల్లర్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.
కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, సీఎంఆర్ రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో గురువారం సమీక్షించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి పెండింగ్ 36 అండర్ టేకింగ్స్ రైస్ మిల్లుల నుంచి మూడు రోజుల్లో రావాలని అన్నారు. అండర్ టేకింగ్స్ రాని రైస్ మిల్లులకు సీఎంఆర్ ఆపాలని అదనపు కలెక్టర్ తెలిపారు.
ఖరీఫ్ సీజన్ పెండింగ్ 45 ఏసికే రైస్ డెలివరీ రైస్ మిల్లర్లు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 2024-25 పెండింగ్ ఖరీఫ్ 45 ఏసికే వారం, పది రోజులలో వస్తాయని, సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్లు సన్నద్ధం కావాలని అన్నారు.
రబీ సీజన్ సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ ప్రారంభించాలని, ప్రతి బాయిల్డ్ రైస్ మిల్లు నుంచి రోజు 2 ఏసికే, రా రైస్ మిల్లు నుంచి 1 ఏసికే చోప్పున మన జిల్లాలో ప్రతి రోజు 40 ప్లస్ ఏసికే సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. 2025-26 సీజన్ ఖరీఫ్, రబీ నుంచి బ్యాంకు గ్యారంటీ 10 శాతం ఇచ్చేలా చూడాలని అన్నారు.
ఎఫ్.సి.ఐ. ప్రతినిధులు ప్రతి రోజు రైస్ డెలివరీ నిర్దేశిత లక్ష్యాల ప్రకారం తీసుకునేలా చర్యలు తీసుకుంటామని, అవసరమైన మేర స్పేస్ ఎఫ్.సి.ఐ. కేటాయించేలా చూస్తామని అన్నారు.
అనంతరం అదనపు కలెక్టర్ మిల్లుల వారీగా పెండింగ్ రైస్ డెలివరీ సంబంధించి సమీక్ష నిర్వహించి త్వరగా రైస్ డెలివరీ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.
ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఏ.ఎం.ఓ. మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, కార్యదర్శి, ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారవేత్త రచ్చ శ్రీనివాస్ కు ఘన నివాళి

- మామిడి వెంకట్ రెడ్డి ఆల్ ఇండియా లాయర్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 10.**
వలిగొండ వ్యాపారవేత్త గుండెపోటుతో మరణించడం జరిగింది ఈ సందర్భంగా శ్రీనివాస్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది గుండెపోటుతో మరణించడం తీరని లోటు అని వలిగొండలో అనేక సేవా కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరికీ సేవలు అందించిన శ్రీనివాస్ లేకపోవడం వలిగొండ ప్రజలకు కుటుంబ సభ్యులకు తీరని లోటు అని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయన వారికి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసి పార్ధివా దేహానికి నివాళులు అర్పించడం జరిగింది
ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి మొగుల శ్రీనివాస్ మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ ఆయిటి పాముల రవి, ప్రభాకర్, మిత్రులు మహేశ్వర%శీ% వెంకటేష్, కీసర్ల మహేందర్ రెడ్డి, కొమురెల్లి పురుషోత్తం రెడ్డి, సతీష్, ఆర్ యాదగిరి, కృష్ణ,పెద్దగోని కృష్ణ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు.. అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

- భీమా, కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరి అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తాం
- జాతీయ మత్స్య రైతుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్




**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.
అదనపు కలెక్టర్, జాతీయ మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్య రైతుల సాధక బాధకాలను సుదీర్ఘంగా చర్చించారు. మత్స్య రైతులకు భీమా, కిసాన్ క్రెడిట్ కార్డు మంజూరు, ఇతర సదుపాయాల కల్పన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.
భారతదేశంలో 3 సంవత్సరాలకు సరిపడా ఆహార ఉత్పత్తుల నిలువ సామర్థ్యం కలిగి ఉన్నామని అన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని యువత కూడా రైతాంగం వైపు ఆసక్తి చూపాలని అన్నారు.
ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివ ప్రసాద్, సంబంధిత అధికారులు, మత్స్య రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు మొదటి వారం నాటికి కోడిగుడ్ల సరఫరా టెండర్ ఫైనల్ చేయాలి



- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- నిబంధనల ప్రకారం కోడిగుడ్ల టెండర్ నోటిఫికేషన్ జారీ చేయాలి
- విద్యా సంస్థలకు కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ, శిథిలావస్థలో ఉన్న భవనాల మార్పు, కామన్ డైట్ మెనూ అమలు, తదితర అంశాలపై సమీక్షించిన అదనపు కలెక్టర్

**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన కోడిగుడ్ల సరఫరా టెండర్ ను ఆగస్టు మొదటి వారం నాటికి ఫైనల్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి గురువారం జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాల్లో కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ, శిథిలావస్థలో ఉన్న భవనాల మార్పు, కామన్ డైట్ మెనూ అమలు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మినహాయించి మిగిలిన సంక్షేమ హాస్టల్, కేజీబీవీ, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర విద్యా సంస్థలకు జిల్లా స్థాయిలోనే అవసరమైన కోడిగుడ్లు కొనుగోలు చేసేందుకు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కొనుగోలు కమిటీకి అధికారాలు అప్పజెప్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు.
జిల్లా కొనుగోలు కమిటీలో విద్యాశాఖ అధికారి, ఎస్సీ అభివృద్ధి అధికారి, బీసీ సంక్షేమ అధికారి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, గిరిజన సంక్షేమ అధికారి, రెసిడెన్షియల్ విద్యా సంస్థల జిల్లా కో-ఆర్డినేటర్లు, పశుసంవర్ధక శాఖ అధికారి, అగ్ మార్క్ అధికారులు సభ్యులుగా ఉంటారని అన్నారు.
ఆగస్టు మొదటి వారం వరకు జిల్లాలో మధ్యాహ్నం భోజనం మినహాయించి మిగిలిన రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన గుడ్లను స్థానికంగా సరఫరా చేసేందుకు టెండర్లను ఫైనల్ చేయాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.
అంగన్వాడి కేంద్రాలు, కేజీబీవీలు, ఇతర విద్యా సంస్థలకు సరఫరా చేసే విధంగా టెండర్ ప్రక్రియ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నూతన టెండర్లు ఫైనల్ అయ్యే వరకు ప్రస్తుత సరఫరా ప్రక్రియ బ్రేక్ కాకుండా చూసుకోవాలని అన్నారు.
జిల్లాలో శిథిలావస్థ భవనాలలో ఉన్న హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలను త్వరగా షిఫ్ట్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. హాస్టల్స్ లో కామన్ డైట్ మెనూ అమలు జరిగేలా చూడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ ను సంబంధిత అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. ప్రతి బుధవారం జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేస్తూ నివేదిక అందించాలని అన్నారు.
జిల్లాలోని పాఠశాలల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన క్యాంపులు చేపట్టాలని అన్నారు. పిల్లలకు సేవింగ్స్ ఖాతా, డబ్బులు ఎలా జమ చేసుకోవాలి, ఆర్థిక అంశాల గురించి వివరించాలని అన్నారు. జిల్లాలో 6వ తరగతి విద్యార్థులందరికీ బ్యాంకు ఖాతాలు ప్రారంభించి, దానిని ఎలా వినియోగించాలో అవగాహన కల్పించాలని అన్నారు. షెడ్యూల్ తయారు చేసుకుని ఏ పాఠశాలలో ఎప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో రిపోర్ట్ అందించాలని అన్నారు.
ఈ సమావేశంలో ఎస్సీ అభివృద్ధి అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, సి.ఎం.ఓ. రాజశేఖర్, ఇంచార్జీ బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు పూజ్యశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి ఆశీస్సులు



**సి కె న్యూస్ ప్రతినిధి:**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విశాఖ శ్రీశారదా పీఠం పూజ్యశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.ఆషాఢ శుద్ధ పౌర్ణమి (గురుపౌర్ణమి) సందర్భంగా ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ చందానగర్ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయంలో చాతుర్మాస్య దీక్షలో ఉన్న శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారిని కలుసుకుని ఆశీర్వాదం తీసుకున్నారు.అలాగే,ఎంపీ రవిచంద్ర శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తన గోత్ర నామంతో ప్రత్యేక పూజలు చేశారు,వేద పండితులు ఆయన్ను శాలువాతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికారు. శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర మహాస్వామి వారు,శ్రీశారదా పీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మానేంద్ర సరస్వతీ స్వాములు ఎంపీ వద్దిరాజుకు తమ ఆశీస్సులు అందజేశారు.

## తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు వారధి

**పెదగంట్యాడ సి కె న్యూస్ ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ఆదేశాల మేరకు, పెందుర్తి ఎమ్మెల్యే శ్రీ పంచకర్ల రమేష్ బాబు నాయకత్వంలో 77వ వార్డు ఇస్లాంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ బట్టు సూర్య కుమారి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం విద్యార్థుల భవిష్యత్తుకు అత్యంత కీలకమని, ఇది కేవలం మార్కుల గురించే కాకుండా పిల్లల సమగ్రాభివృద్ధికి, వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడుతుందని అన్నారు.
హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రమీల మాట్లాడుతూ, పరస్పర అవగాహన, సమస్యల సత్వర పరిష్కారం, క్రమశిక్షణ, విలువలు, నమ్మకం, ప్రోత్సాహం, ఒకే దిశలో ప్రయాణం వంటి అంశాలకు ఆత్మీయ సమావేశాలు ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ సమావేశాలు స్నేహపూర్వక వాతావరణంలో జరగాలని, పిల్లల బలాలు, విజయాలపై దృష్టి సారించాలని, నిర్దిష్ట సలహాలు ఇవ్వాలని, తల్లిదండ్రుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, తదుపరి చర్యలపై స్పష్టత ఉండాలని ఆమె సూచించారు.
తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు విద్యార్థుల ప్రయాణంలో మైలురాళ్లు వంటివని, వీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా పిల్లలకు మెరుగైన విద్యను, బంగారు భవిష్యత్తును అందించవచ్చని ఆమె పునరుద్ఘాటించారు.
ఈ కార్యక్రమంలో 77వ వార్డు టీడీపీ అధ్యక్షులు పాల అచ్చిలనాయుడు, సీనియర్ నాయకులు మంత్రి రవి, నాగేశ్వరరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె. వివేకానంద రావు, ఇతర సిబ్బంది, కూటమి నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదు మేరకు ఏటూరునాగారం ఏ.ఎస్.పి హుకుం జారీ.

- "ఇసుక లారీల పార్కింగ్ విషయంలో స్పష్టత కల్పించిన పోలీస్ శాఖ"
- "ప్రయాణికులకు భంగం కల్పిస్తే" సహించేదే లేదు. ఏ.ఎస్.పి ఏటూరునాగారం"
- "ఇసుక క్వారీ యాజమాన్యానికి ఏ.ఎస్.పి ఆదేశాలు జారి"
- "ప్రజా ఫిర్యాదు మేరకు, స్పందించిన అధికార యంత్రాంగం"

**"ములుగు జిల్లా సికే న్యూస్ ప్రతినిధి భార్గవ్"**
ములుగు జిల్లాలోని పలు మండలాలలో ఇసుక లారీల ఇష్ట రాజ్యం పార్కింగ్ విషయంలో తేల్చి చెప్పిన ఏ.ఎస్.పి ఏటూరునాగారం, ములుగు జిల్లా వ్యాప్తంగా పాత్రికేయుల కథనాలకు స్పందించిన ఏటూరునాగారం ఏ.ఎస్.పి పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ ఇసుక లారీ పార్కింగ్ విషయంలో ప్రజలకు స్పష్టత కల్పించారు.. ఇటీవల వెంకటాపురం మండలంలోని యాకన్నగూడెం రాళ్లవాగు వంతెన సమీప ప్రాంతాలలో బ్రిడ్జ్ మరమ్మత్తులు కొనసాగుతున్నందున పదుల సంఖ్యలో నిలిచిపోయిన ఇసుక లారీల వలన, స్థానిక ప్రయాణికులు ఎదుర్కొంటున్నటువంటి ఫిర్యాదుల మేరకు వెంకటాపురం మండల పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా. సకాలంలో స్పందించిన వెంకటాపురం సబ్ ఇన్స్పెక్టర్ సంఘటన స్థలానికి చేరుకొని. జాతీయ రహదారిపై స్థానిక ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారినటువంటి. ఇసుక లారీల అడ్డు తొలగించారు... అనంతరం ప్రయాణికులకు సరళ మార్గం ఏర్పరిచారు.. ప్రయాణికుల ప్రజా ఫిర్యాదు మేరకు పలు మండలాలలో ఇసుక క్వారీ యాజమాన్యానికి ఏటూరునాగారం ఏ.ఎస్.పి ఇసుక లారీ యాజమాన్యం తప్పనిసరిగా లారీల పార్కింగ్ విషయంలో శ్రద్ధ వహించాలని తెలిపారు... ప్రభుత్వ ఆంక్షలు విరుద్ధంగా ప్రవర్తిస్తూ తప్పటడుగులు వేస్తే మాత్రం. సహించేదే లేదు అని ఇసుక క్వారీల యాజమాన్యానికి ఉత్తర్వులు జారీ చేశారు..



## బీజేపీ ఆధ్వర్యంలో గురువులకు ఘన సత్కారం

- గురువు తత్వం మన సంస్కృతిలో పునితమైనది
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**సి కె న్యూస్ ప్రతినిధి:**శ్రీ గురు పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం ఖమ్మం జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వేడుకలు వైభవంగా నిర్వహించబడ్డాయి.
ఈ కార్యక్రమానికి ఖమ్మం బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.
వేదికపై ప్రముఖ గురువులు, ఉపాధ్యాయులు, వేద పండితులు, సాంప్రదాయ కళల మాస్టర్లకు ఘన సన్మానం నిర్వహించారు. ముఖ్యంగా తేజశ్రీ, కొదండ రామాచార్యులు, తాంద్ర రాంప్రసాద్ గురుస్వామి, ఆరుట్ల శ్రీనివాసాచార్యులు, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి లను ప్రత్యేకంగా గౌరవించారు. వారందరికీ శాలువాలు కప్పి, మొమెంటోలు అందించి సేవలను ప్రశంసించారు.
ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ గురువు తత్వం మన సంస్కృతిలో పునితమైనది. గురువు బోధనలే విద్యార్థుల భవితకు బలం. గురువును 'పరబ్రహ్మ'గా భావించే దేశం మనది. ప్రతి విద్యార్థి తమ గురువును గౌరవిస్తూ, వారి ఆశయాన్ని నమ్మి ఎదగాలి. ప్రభుత్వాలు, ప్రైవేట్ విద్యాసంస్థలు గురువులకు కనీస గౌరవాన్ని కల్పిస్తూ, వేతనాలు సమయానికి చెల్లించాలి," అని పిలుపునిచ్చారు.ఇలాంటి వేడుకల ద్వారా గురుత్వాన్ని గుర్తించి, విద్య, సంస్కృతి పరిరక్షణకు బీజం వేయడం ప్రస్తుత సమాజానికి అవసరం అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ఇచ్చిందని వారు అభిప్రాయపడ్డారు.ఈ వేడుకల్లో ఖమ్మం జిల్లా గురు పౌర్ణమి కన్వీనర్ మేకల నాగేందర్, గెంటేల విద్యాసాగర్ బీజేపీ ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, సుదర్శన్ మిశ్రా ,మందడపు సుబ్బారావు, తడుపునూరి రవీందర్ , మందా సరస్వతి, అత్తి విజయ రెడ్డి , నెల్లూరు బెనర్జీ, పొట్టి మూర్తి జనార్దన్, రజినీ రెడ్డి, శ్రీరామనేని మనీ, ఈశ్వరప్రగడ రాము, పాలెపు రాము తదితరులు పాల్గొన్నారు.

# రష్మిక ప్లేస్ కి ఎసరు పెట్టేలా అమ్మడి ప్లాన్..?



కన్నడ పరిశ్రమలో ఆరేళ్ల క్రితమే హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది అందాల భామ రుక్మిణి వసంత్. హిందీలో అప్ స్టార్స్ అనే సినిమాలో ఎన్.జి.ఓ గర్ల్ గా కనిపించిన రుక్మిణి కన్నడలో బర్ బల్ ట్రియాలజీ కేస్ 1 ఫైండింగ్ వజ్రముని సినిమాలో నటించింది. ఆ సినిమాలో రుక్మిణిని చూసి రక్షిత్ శెట్టి సప్త సాగరాలు దాటి సినిమాలో ఛాన్స్ పట్టేసింది. సప్త సాగరాలు దాటి రెండు భాగాల్లో రుక్మిణి వసంత్ యాక్టింగ్ అదరగొట్టేసింది. సినిమాలో ఆమెను చూసిన యూత్ ఆడియన్స్ అంతా ఆమెకు ఫిదా అయ్యారు. సప్త సాగరాలు దాటి సినిమా తర్వాత రుక్మిణి వసంత్ సౌత్ ఆడియన్స్ కి హోలిలిట్ ఫేవరెట్ అయ్యింది. అమ్మడికి వరుసగా ఇతర భాషల నుంచి ఛాన్స్ లు వస్తున్నాయి. ఇప్పటికే తమిళ్ లో విజయ్ సేతుపతితో ఏస్ సినిమా చేసిన రుక్మిణి వసంత్ శివ కార్తికేయన్ తో మదరాసి సినిమాలో కూడా అవకాశం అందుకుంది. ఇక తెలుగులో నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమాతో వచ్చినా ఆ సినిమా ఎవరు పట్టించుకోలేదు. లేటెస్ట్ గా అమ్మడు ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో సినిమాలో ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. నీల్ తో సినిమా అది కూడా ఎన్టీఆర్ లాంటి స్టార్ తో ఛాన్స్ అంటే అది మామూలు విషయం కాదు. తప్పకుండా రుక్మిణి సౌత్ సినిమాల్లో తన ఇంపాక్ట్ గట్టిగా చూపించేలా ఉందని అనిపిస్తుంది. తనకు యూత్ ఆడియన్స్ లో ఏర్పడిన క్రేజ్ చూస్తే సరిగ్గా ఒక్క బ్లాక్ బస్టర్ పడితే ఇక అమ్మడిని తీసుకెళ్లి టాప్ ప్లేస్ లో పెట్టేలా ఉన్నారు. ఆల్రెడీ కన్నడ నుంచి వచ్చి రష్మిక టాలీవుడ్ ని మాత్రమే కాదు పాన్ ఇండియా లెవెల్ లో సూపర్ సెన్సేషన్ గా మారింది. ఇక ఇప్పుడు రష్మిక తర్వాత రుక్మిణి అదే రేంజ్ ఫాం కొనసాగించాలని చూస్తుంది. రష్మిక ప్లేస్ కి ఎసరు పెట్టే ప్లానింగ్ లో భాగంగానే రుక్మిణి స్టార్ ఛాన్స్ లు పట్టేస్తుందని అంటున్నారు. ఏది ఏమైనా తప్పకుండా రుక్మిణికి ఆ ఛాన్స్ ఉందనే అనిపిస్తుంది. రుక్మిణి వసంత్ చేస్తున్న ఎన్టీఆర్ సినిమా బ్లాక్ బస్టర్ కొడితే మాత్రం అమ్మడికి ఆపడం ఎవరి వల్లా కాదని చెప్పొచ్చు. ఇదే కాదు మరో రెండు మూడు క్రేజీ ప్రాజెక్ట్స్ కూడా లైన్ లో ఉన్నట్టు తెలుస్తుంది.



**గులాబీ తుఫానులో మెరుస్తున్న రీతూ వర్మ**



**మిస్ వరల్డ్ 2025 కోసం ఎరుపు రంగులో మానుషి చిల్లర్ సిజిల్స్**

# సుష్.. 8 గం.లకు ఓసారి స్టెరాయిడ్ తీసుకోకపోతే?



సాహసోపేతమైన నిర్ణయాలతో సంచలనాలకు తెర తీయడం కొందరికే చెల్లింది. ఈ కేటగిరీకే చెందుతుంది సుస్మితాసేన్. రెండు దశాబ్ధాల క్రితం విశ్వసుందరిగా ఆవిర్భవించిన సుస్మితాసేన్ తన జీవితంలో చాలామంది అందాల రాణులను రూపొందించిన మేటి ధీశాలి. పలువురు హీరోలతో డేటింగులు చేసిన సుస్మితాసేన్ చివరికి ప్రేమ వైఫల్యం కారణంగా పెళ్లికి దూరంగా ఉండిపోయింది. అంతేకాదు 24 సంవత్సరాల వయసులోనే పిల్లలను దత్తతకు తీసుకోవాలనే నిర్ణయంతో సంచలనం సృష్టించింది. సుష్ కొందరు పిల్లలను దత్తత తీసుకుని వారి ఆలనాపాలనా చూస్తోంది. వారు పెరిగి పెద్దవాళ్లయ్యారు. ఇక మోడల్ రోహన్ షాల్‌తో లేటు వయసులో డేటింగ్ చేస్తూ చర్చనీయాంశమైంది. ఈ కథంతా ఒక వైపు.. సుష్ గురించి బయటి ప్రపంచానికి తెలియని మరో కథ కూడా ఉంది. ఈ కథ నిజంగా ఆశ్చర్యపరుస్తుంది. షాక్ కి గురి చేస్తుంది. నాణేనికి మరోవైపు చాలా ప్రమాదకరమైన జీవితం ప్రత్యక్షమవుతుంది.

నిజానికి నిరంతరం ఉల్లాసంగా ఎనర్జిటిగ్గా కనిపించే సుస్మితాసేన్, అనారోగ్యంతో చాలా కఠినమైన పరిస్థితుల్ని ఎదుర్కొంటోందని ఎవరికీ తెలీదు. ఇటీవల నటనా కెరీర్ లో బిజీ అయిన సుస్మితాసేన్ ఈరోజు ఇలా జీవించి ఉండగలిగింది అంటే.. దానికి కారణం ప్రతి ఎనిమిది గంటలకు ఒకసారి విధిగా స్టెరాయిడ్ తీసుకోవడమే కారణమనే విషయం ఎవరికైనా తెలుసా?2023లో భారీ గుండెపోటుకు గురైన తర్వాత ప్రతి ఎనిమిది గంటలకు ఒకసారి హైడ్రోకార్డిసోల్ అనే స్టెరాయిడ్ తీసుకోవాలని వైద్యులు సూచించారు. తన శరీరంలో కార్డిసోల్ హార్మోన్ ఉంది. దానివల్ల అడ్రినల్ గ్రంథులు పని చేయవు. అవి స్రావాలను ఉత్పత్తి చేయవు. ఇది ప్రాణాంతకమైనది. దీనిని సరి చేయాలంటే, ప్రతి ఎనిమిది గంటల కోసారి హైడ్రో కార్టిసోన్ అనే స్టెరాయిడ్ ని ఇంజెక్ట్ చేయాలి. అలాగే ఇష్టానుసారం బరువైన పనులు, వ్యాయామాలు కూడా చేయకూడదు. కానీ సుస్మితాసేన్ వైద్యుల సూచనలకు భిన్నంగా ప్రవర్తించింది. తన ఫిట్నెస్ కోచ్ ని పిలిచి జిమ్నాస్టిక్స్ ప్రాక్టీస్ చేసింది. సుష్ యాంటి గ్రావిటీ వ్యాయామాలు చేసింది. ఎరోప్లేన్ ఫిట్నెస్ సెషన్స్ కి అటెండయింది. డిటాక్సిఫికేషన్ ప్రారంభించింది. ఇంకా చాలా ట్రై చేసింది. కానీ అకస్మాత్తుగా ఒకరోజు తీవ్ర అస్వస్థతకు గురైంది. ఆ సమయంలో దుబాయ్ నుంచి అబుదబీ తీసుకెళ్లి చికిత్స చేయించారు. ఆ తర్వాత టర్కీ నుంచి వైద్యుడు ఒకరు ఫోన్ చేసి సుస్మితాసేన్ జీవితంలో మిరాకిల్ జరిగిందని చెప్పారు. ఇప్పుడు తన అడ్రినల్ గ్రంధి సవ్యంగా పని చేస్తోంది. ఆల్రెడీ పని చేయకుండా పోయినది తిరిగి పని చేయడం తన 35 ఏళ్ల కెరీర్ లో చూడలేదని ఆ డాక్టర్ కాంప్లిమెంట్ ఇచ్చాడు. సుస్మితకు చివరికి స్టెరాయిడ్ తో పని లేకుండా జీవించే అవకాశం లభించింది. ఇది నిజంగా మెడికల్ హిస్టరీలో ఒక సంచలనం.